ప్రజాకలం పాఠకులకు, ప్రకటనదారులకు, అధికారులకు రాజకీయనాయకులకు, కార్యకర్తలకు సిబ్బందికి, మిత్రులకు, మా శ్రేయోభిలాషులకు క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

గమనిక - ఎడిటర్
ఉగాది పర్వదినం సందర్భంగా నేడు (మంగళవారం) మా కార్యాలయానికి సెలవు. కావున బుధవారం సంచిక వెలువడదు.
- ఎడిటర్

RNI NO.TELTEL/2010/33275

ఎడిటర్- కలకొండ రామకృష్ణ

ప్రజా కలం

తెలుగు దినపత్రిక

Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com, www.magzter.com

తీపి, చేదు కలిసిందే జీవితం..
కష్టం, సుఖం తెలిసిందే జీవితం...
ఆ జీవితం ఆనందోత్సహాలని పూయించేందుకు వస్తుంది...
ఉగాది పర్వదినం
ఎడిటర్- కలకొండ రామకృష్ణ

మంగళవారం | 09-04- 2024 | సంపుటి: 15 , సంచిక: 08, | నిజామాబాద్ | పేజీలు: 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ పన్నాగం

ఓట్ల కోసం మతాల మధ్య గొడవలు పెట్టే ప్రయత్నం

ఎక్కడ ఉన్నా నా గుండెచప్పుడు కొడంగలే
ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా: సీఎం రేవంత్
కొడంగల్ కాంగ్రెస్ నాయకులతో సీఎం సమీక్ష

కొడంగల్, ఏప్రిల్ 8 (ప్రజాకలం ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను పడదోసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని, వెనక నుంచి గూడుపుఠానీ జరుగుతోందని ఆరోపించారు. ఓట్ల కోసం మతాల మధ్య గొడవలు పెట్టాలని కొందరు ప్రయత్నిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి కాంగ్రెసను ఓడించేందుకు పన్నాగాలు పన్నుతున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సోమవారం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లోని తన నివాసంలో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో మండలాల వారీగా లోక్‌సభ ఎన్నికలపై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, పార్టీ పరిశీలకుడు సంపత్‌కుమార్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డితో కలిసి మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఈ సమీక్ష నిర్వహించారు. అనంతరం కార్యకర్తలనుద్దేశించి సీఎం మాట్లాడుతూ.. కొడంగల్‌లో కాంగ్రెసకు మెజారిటీ రాకుండా చేసి తనను దెబ్బకొట్టాలనే కుట్ర జరుగుతోందన్నారు. వంద రోజుల్లోనే నియోజకవర్గానికి మెడికల్, ఇంజనీరింగ్, వెటర్నరీ, నర్సింగ్, జూనియర్, డిగ్రీ కాలేజీలు తెచ్చుకున్నామని, వందల కోట్లతో తండాలకు రోడ్లు మంజూరు చేసుకున్నామని, రూ. 4 వేల కోట్లతో నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తెచ్చుకున్నామని, గత ప్రభుత్వం విద్య, ఉద్యోగాలను విస్మరిస్తే.. తాము మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. ఇంత చేస్తున్న తనను ఎందుకు పడదోయాలని చూస్తున్నారని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. తెరచాటు కుట్రలను కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

తరువాయి 2వ పేజీలో...

ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు షాక్..

కవితకు బెయిలిస్తే మొదటికే మోసం

- సాక్ష్యాలు తారుమారు చేసి, సాక్ష్యులపై ఒత్తిడి తెచ్చే ముప్పు
- కుమారుడి పరీక్షలనేది బెయిల్‌కి పెద్ద కారణం కానే కాదు
- బెయిల్ నిరాకరిస్తూ ఈడీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఢిల్లీ మద్యం కేసులో ఈడీ ప్రత్యేక కోర్టు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ నిరాకరించింది. కవితకు బెయిల్ ఇస్తే సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశం ఉందని, సాక్ష్యాధారాలను తారుమారు చేసి తప్పించుకునే ముప్పు ఉందని కోర్టు అభిప్రాయపడింది. కుమారుడి పరీక్షల కోసం కవితకు బెయిల్ ఇవ్వడం తప్పనిసరి కానేకాదని న్యాయమూర్తి కావేరి భవేజా వ్యాఖ్యానించారు. దర్యాప్తులో పాల్గొనకముందు, నోటీసులు అందుకున్న తర్వాత.. కవిత తన ఫోన్లలోని సమాచారాన్ని విధ్వంసం చేసినట్టు ఫోరెన్సిక్ నివేదికలో తేలిందని, ఆమె సాక్ష్యులను ప్రభావితం చేశారన్న విషయం కూడా స్పష్టమైందని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈ సమయంలో కవితకు బెయిల్ ఇస్తే ఆమె సాక్ష్యాలను తారుమారు చేసే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు.

తరువాయి 2వ పేజీలో...

బీజేపీ గ్రాఫ్ దిగజారుతోంది

- అందుకే మా మేనిఫెస్టోపై నిందలు
- కాంగ్రెస్ న్యాయపత్రలో ముస్లింలీగ్ వ్యాఖ్యలపై నిప్పులు చెరిగిన ఖర్గే
- ప్రధానిపై ఈసీకి ఫిర్యాదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 : కాంగ్రెస్ పార్టీ ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టో 'న్యాయపత్ర'లో ముస్లిం లీగ్ ముద్ర ఉందంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై దుమారం కొనసాగుతూనే ఉంది. తాజాగా కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధానిపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. మోదీ ప్రసంగాలు ఆర్ఎస్ఎస్ కంపు కొడుతున్నాయని దుయ్యబట్టారు. మరోవైపు ప్రధాని చేసిన వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వరుస పోస్టులు పెట్టిన ఖర్గే ప్రధాని సహా బీజేపీ సైద్ధాంతిక వాది, జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీపై నిప్పులు చెరిగారు. స్వాతంత్ర్యోద్యమకాలంలో కాంగ్రెసకు వ్యతిరేకంగా బ్రిటిషర్లకు ముఖర్జీ మద్దతు పలికారని విమర్శలు గుప్పించారు. "మోదీ–అమిత్‌షాలు తమ రాజకీయ సైద్ధాంతికులుగా పేర్కొంటున్న వారు స్వాతంత్ర్యోద్యమకాలంలో భారతీయులకు వ్యతిరేకంగా బ్రిటీషర్లకు, ముస్లింలీగ్‌కు మద్దతు పలికారు. ఆఖరుకు ఈ రోజు కూడా కాంగ్రెస్ న్యాయపత్రకు వ్యతిరేకంగా ముస్లింలీగ్‌ను ప్రయోగిస్తున్నారు. కానీ, మా న్యాయపత్ర.. దేశంలోని సాధారణ పౌరుల అవసరాలు, ఆకాంక్షలు, వారి డిమాండ్లకు అద్దం పడుతోంది" అని ఖర్గే పేర్కొన్నారు. "మోదీ ప్రసంగాలు ఆర్ఎస్ఎస్ కంపు కొడుతున్నాయి. బీజేపీ ఎన్నికల గ్రాఫ్ రోజు రోజు పడిపోతోంది. అందుకే ఆర్ఎస్ఎస్ తమ ప్రియమిత్రుడు ముస్లింలీగ్‌ను గుర్తు చేసుకుంటోంది" అన్నారు.

తరువాయి 2వ పేజీలో...

పర్మిషన్ అప్పుడు... కట్టుడేమో ఇప్పుడు..!!

ప్రజా కలం ప్రత్యేకం..

- తొమ్మిదో వార్డులో దర్జాగా అక్రమ నిర్మాణాలు
- అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ప్రజాప్రతినిధి..?
- మున్సిపల్ ఆదాయానికి భారీ గండి కొడుతున్న అక్రమ నిర్మాణాలు
- చోద్యం చూస్తున్న మెట్ పల్లి మున్సిపల్ అధికారులు

జగిత్యాల ఏప్రిల్ 8 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం, వార్డులో ప్రజా ప్రతినిధుల చేతివాటం కారణంగా మున్సిపల్ కు రావలసిన ఆదాయానికి భారీగా గండి పడుతోంది. ప్రధానంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలే ఎక్కువగా ఉండడంతో ఒక తీరు పర్మిషన్ తీసుకుని, మరో తీరు నిర్మాణాలను జరుపుతూ మున్సిపల్ కు రావలసిన ఆదాయాన్ని

తరువాయి 2వ పేజీలో...

వాళ్లు చేసి.. మమ్మల్ని అంటున్నారు..

- నీటి కొరతపై మంత్రి పొంగులేటి ఫైర్

ఖమ్మం: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం వైరా నియోజకవర్గ కేంద్రంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిన్నదని.. ఆ పరిస్థితుల్లో నీటిని మొత్తం వేస్ట్‌గా దిగువ ప్రాంతాలకు వదిలారన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నీటి కొరత ఏర్పడిందని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతులను రెచ్చగొట్టేందుకు సానుభూతి పొందేందుకు కేసీఆర్ నటిస్తున్నారని.. రైతాంగం అర్థం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. సాగర్ జలాలతో ఈ ప్రాంత చెరువులు, కుంటలను నింపి త్రాగునీటి ఇబ్బందులను తొలగిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రం తీవ్రంగా దెబ్బ తిన్నదన్నారు. బీఆర్ఎస్ నాయకులు లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. నీటి సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారని.. ఇది ఎప్పటికీ జరగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పేదల పక్షపాతి అని.. వారి సంక్షేమం కోసం ఎన్ని విధాలైనా కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడుతుందని వెల్లడించారు. వేసవికాలంలో వర్షాలు పడటం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుపిస్తున్నారన్నారు.

భవిష్యత్ బాగుండాలంటే కాంగ్రెస్‌ను ఆదరించండి

ఆదిలాబాద్ : భవిష్యత్ బాగుండాలంటే కాంగ్రెస్‌ను ఆదరించాలని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... పెండింగ్ పనులను అన్నీ పూర్తి చేస్తామన్నారు. జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగంలో ఉంచుతామని తెలిపారు. దేహాలు ముక్కలు అయినా పర్వాలేదని దేశం కోసం పని చేసింది ఇందిరా గాంధీ కుటుంబమని చెప్పుకొచ్చారు. బీజేపీ మతాల గురించి తప్ప పనుల గురించి చెప్పరని విమర్శించారు. మోదీ వచ్చి ఆదిలాబాద్‌కు ఏం ఇచ్చారని ప్రశ్నించారు. మూతపడ్డ సీసీఐ పరిశ్రమ గురించే మాట్లాడలేదన్నారు. విద్య మీద బట్టల మీద 12 శాతం టాక్సీ వేసిందని.. పేదలను మరింత పేదలను చేసిందని విమర్శించారు. ప్రజలు తల్చుకుంటే ఎవ్వరిని ఎక్కడ కూర్చోబెట్టాలో అక్కడ కూర్చోబెడతా రన్నారు. బీజేపీకి జంతువుల మీద ఉన్న ప్రేమ ప్రజల మీద లేదన్నారు. సచ్చిన శవాలకు బీజేపీ టాక్సీ వసూల్ చూశారని మండిపడ్డారు.

నిబంధనలపై నీళ్లు..

విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్ల ఏర్పాటు

- వాటర్ ప్లాంట్ ఏర్పాటులో అధికారుల చేతివాటం
- అనుమతులు పక్కన పెట్టి వసూళ్లకు తగ్గి
- మంచి నీటి కోసం మోసపోతున్న జనం

2లో



కాంగ్రెస్‌ను ఓడించేందుకు
బీఆర్ఎస్, బీజేపీ పన్నాగం

మొదటి పేజీ తరువాయి...

నా గుండెచప్పుడు కొడంగల్..

"నేను ఎక్కడున్నా నా గుండెచప్పుడు కొడంగల్ మాత్రమే. నాతో కొట్లాడే హక్కు మీకుంది. రాష్ట్రానికే నాయకత్వం వహించే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారు. కొడంగల్‌ను దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదాం" అని కాంగ్రెస్ కార్యకర్తలతో సీఎం రేవంత్ అన్నారు. కొడంగల్‌ను అభివృద్ధి చేయనీయకుండా బీజేపీ నాయకురాలు అరుణమ్మ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీలో జాతీయ ఉపాధ్యక్ష పదవి తెచ్చుకున్న అరుణమ్మ.. పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా ఎందుకు తేలేకపోయారని ప్రశ్నించారు. కాంగ్రెసను ఓడించాలని బీజేపీ, బీఆరెస్ అంటున్నాయని, ఎందుకు ఓడించాలో చెప్పాలని అన్నారు. ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకా? రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇచ్చినందుకా? 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తున్నందుకా? ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకా? అని నిలదీశారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం కొడంగల్‌లో ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్రూం ఇల్లు ఇచ్చిందా ? అని సీఎం ప్రశ్నించారు. పదేళ్లుగా ప్రధానిగా ఉన్న మోదీకి మళ్లీ ఓటేసి గెలిపిస్తే ఆయనేమైనా ఇప్పుడు చంద్రమండలానికి రాజు అవుతారా? అని ఎద్దేవా చేశారు. పదేళ్లుగా ప్రధానిగా మోదీ ఈ ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను అత్యధిక నిధులు తీసుకువచ్చానని, ఎన్నికల తర్వాత మరిన్ని నిధులతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి కొడంగల్ నియోజకవర్గంలో 50 వేల ఓట్ల మెజారిటీ ఇవ్వాలని, తన గౌరవం తగ్గకుండా చూడాలని కార్యకర్తలను కోరారు. రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాలనూ గెలిపిస్తే రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని అన్నారు. కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడు తిరుపతిరెడ్డి ఆరోగ్యం బాగాలేకపోయినా రాత్రి వరకు సమీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రేవంత్‌రెడ్డి శ్రమను చూసి తాను ముగ్ధుడినయ్యానని అన్నారు.

సీఎం రేవంత్‌కు తప్పిన ప్రమాదం
కాన్వాయ్‌లో పేలిన ఓ వాహనం టైర్

వికారాబాద్ :సీఎ రేవంత్‌కు ప్రమాదం తప్పింది. కాన్వాయ్‌లోని ఓ వాహనం టైర్ ఒక్కసారిగా పేలిపోయింది. డ్రైవర్ అప్రమత్తతతో ప్రమాదం తప్పింది. సోమవారం మధ్యాహ్నం సీఎం కొడంగల్ వెళ్తుండగా వికారాబాద్ జిల్లా మన్నెగూడ సమీపంలో ఒక్కసారిగా కాన్వాయ్‌లో ఉన్న ఓ ల్యాండ్ క్రూజర్ వాహనం టైర్ పేలిపోయింది. డ్రైవర్ కారును పక్కకు మళ్లించి నిలిపివేశాడు. మెకానిక్‌ను పిలిపించి పేలిన టైరును మార్పించారు.

ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు షాక్..

మొదటి పేజీ తరువాయి...

కవిత మహిళ అయినప్పటికీ ఆమెకు బెయిల్ ఇవ్వకపోవడానికి ఇవే ప్రధాన కారణాలని న్యాయమూర్తి కావేరి భవేజా వివరించారు. కవిత కుమారుడికి సగం పరీక్షలు ఇప్పటికే ముగిశాయని.. అతని వద్ద సోదరుడు, తండ్రి, పిన్ని తదితరులు ఉన్నారని న్యాయమూర్తి గుర్తుచేశారు. అసలు కవిత కుమారుడు ఏం చదువుతున్నాడు? ఎన్నిరోజులు బెయిల్ కావాలి? అనే అంశాలపై స్పష్టత ఇవ్వలేదని.. అతడి వద్ద ఉన్న సన్నిహిత బంధువులు అతనికి ఎందుకు మానసిక మద్దతు అందించలేరో వివరించలేదని పేర్కొన్నారు. కవిత 19 ఏళ్ల పెద్ద కుమారుడు స్పెయిన్‌లో తల్లిదండ్రులు తన పక్కన లేకుండానే చదువుకో గలుగుతున్నప్పుడు.. బంధువులు పక్కన ఉండగా చిన్న కుమారుడు పరీక్షలు ఎందుకు రాయలేడని ప్రశ్నించారు. టెక్నాలజీ యుగంలో తండ్రి ఇతర బంధువులు, సోదరుడు డిజిటల్ ఉపకరణాల ద్వారా కూడా కవిత కుమారుడితో సంబంధాలు ఏర్పరుచుకోవచ్చని కోర్టు అభిప్రాయపడింది. చదువుకున్న, సంపన్నులైన మహిళలు ఈరోజుల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, అక్రమ కార్యకలాపాలకు కూడా పాల్పడుతున్నారని, అందువల్ల కోర్టు అలాంటి వారికి బెయిల్ ఇచ్చేముందు న్యాయ సమ్మతంగా వ్యవహరించాల్సి ఉంటుందని న్యాయమూర్తి పేర్కొన్నారు.

బీజేపీ గ్రాఫ్ దిగజారుతోంది

మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోపై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధాకరమని సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్ అన్నారు. ప్రధాని మోదీపై కఠిన చర్యలు తీసుకోవాలని తాము కోరుతున్నట్టు చెప్పారు. మరోనేత పవన్ ఖేరా మాట్లాడుతూ.. కాంగ్రెస్ మేనిఫెస్టోకు ముస్లిం లీగ్‌ను ఎందుకు ఆపాదిస్తున్నారని ప్రశ్నించారు.

కాంగ్రెస్, ఎన్సీ సీట్ల ఒప్పందం ఖరారు

జమ్ము కశ్మీర్‌లోని ఐదు, లఢక్‌లోని ఒక లోక్‌సభ స్థానానికి సంబంధించి కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) మధ్య సీట్ల పంపకం ఒప్పందం కుదిరింది. చెరో మూడు స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించాయి. ఈ మేరకు ఎన్సీ అధినేత ఫరూక్ అబ్దుల్లా సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఉధంపూర్, జమ్ము, లఢక్ సీట్ల నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు, అనంత్‌నాగ్, బారాముల్లా, శ్రీనగర్‌ల నుంచి తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని వెల్లడించారు. కాగా, అనంత్‌నాగ్ నుంచి పీడీపీ అధినాయకురాలు మెహబూబా ముఫ్తీ స్వయంగా పోటీ పడుతున్నారు. దీంతో ఇక్కడ ఎన్సీ, పీడీపీ, డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ అధినేత గులాం నబీ ఆజాద్ మధ్య త్రిముఖ పోటీ నెలకొనే అవకాశం ఉంది. అయితే, బరిలోఉండాలా? వద్దా? అన్నదానిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని ఆజాద్ చెప్పారు.

వచ్చేది మేమే!: రాహుల్

శివనీ, ఏప్రిల్ 8: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యమని ఆ పార్టీ అగ్ర నేత రాహుల్‌గాంధీ ధీమా వ్యక్తంచేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఈ సారి విప్లవాత్మక నిర్ణయాలు చేర్చామన్నారు. దేశంలోని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళలతోపాటు పేద మహిళల బ్యాంకు ఖాతాల్లో ఏటా రూ.లక్ష చొప్పున జమ చేస్తామని తెలిపారు. సోమవారం మధ్యప్రదేశ్ శివనీ జిల్లా మాండ్లా లోక్‌సభ స్థానం పరిధిలోని ధనోరాలో జరిగిన ఎన్నికల సభలో ఆయన ప్రసంగించారు. 'ఆశా, అంగన్వాడీ కార్యకర్తలకు ఇప్పుడిస్తున్న వేతనాలను రెట్టింపు చేస్తాం. దేశంలోని ప్రతి నిరుద్యోగికీ ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఏడాదిపాటు అప్రెంటిసషిప్ ఇచ్చేలా కొత్త చట్టం తెచ్చాం. కాంట్రాక్టు ఉద్యోగాల విధానానికి స్వస్తి చెబుతాం. పంటలకు కనీస మద్దతు కోసం చట్టం రూపొందిస్తాం.' అని రాహుల్ పేర్కొన్నారు

పర్మిషన్ అప్పుడు... కట్టుడేమో ఇప్పుడు..!!

మొదటి పేజీ తరువాయి...

రాకుండా చేస్తున్నారు కొందరు. అంతేకాకుండా గతంలో ఎప్పుడో 10 సంవత్సరాల క్రితం ఇంటి నిర్మాణానికి పరిమిషన్ తీసుకొని ఇప్పుడు నిర్మాణాలు జరుపుతూ మున్సిపల్ అధికారి యంత్రంగాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని 9వ వార్డులో గల ఓ కాల ఓ ఇంటి యజమాని తన ఇంటి నిర్మాణం కొరకు సుమారు గత పది సంవత్సరాల క్రితం మున్సిపల్ నుండి పర్మిషన్ తీసుకున్నాడు. అయితే పదేళ్ల నుండి ఎప్పుడు కూడా నిర్మాణం చేపట్టకుండా పదేళ్ల తర్వాత అదే పర్మిషన్ సాకు చూపుతూ ఇప్పుడు నిర్మాణం చేపడుతు ండడం చర్చానీయాంశమవుతుంది. అయితే మున్సిపల్ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకొని రెండేళ్లలోపే నిర్మాణ పనులు ప్రారంభించాల్సి ఉండగా అవేమీ పట్టించుకోకుండా సదరు వార్డులో దర్జాగా నిబంధనలు అతిక్రమిస్తూ ఇంటి నిర్మాణం జరుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే సదరు ఇంటి నిర్మాణానికి ఆ వార్డులో ఉండే ప్రజాప్రతినిధి అండగా ఉండి మున్సిపల్ అధికారులను తాను చూసుకుంటానని చెబుతూ దర్జాగా నిర్మాణ పనులను కొనసాగిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వ్యవహారంపై ప్రజాకలం ప్రతినిధి సంబంధిత ఇంటి నిర్మాణ నిర్వాహకులను సంప్రదించగా తాము ఇంటి నిర్మాణ విషయమై స్థానిక ప్రజాప్రతినిధికి చెప్పు కున్నామని, అంత ఆయనే చూసుకుంటున్నాడని చెప్పడం విశేషం. ఈ నేపథ్యంలో కొన్ని వార్డుల్లో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నది ఆ వార్డు కౌన్సిలర్ లేనని చెప్పకనే చెబుతున్నట్లు అవుతోంది. ఎక్కువగా ఇంటి నిర్మాణాల్లో మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తూ అక్రమ నిర్మాణాలను బహిరంగం గానే ప్రోత్సహిస్తున్నా రన్న విమర్శలు వెలు వెత్తుతున్నాయి. అంతేకా కుండా కొంతమంది మున్సిపల్ అధికారులను మచ్చిక చేసుకుని అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకో కుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలు సైతం తీసుకుంటున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను అరికట్టడంతో పాటు, అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహం అందిస్తున్న సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులపై అవసరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రంజాన్ తోఫా పంపిణీ..

వైరా ఏప్రిల్ 8 (ప్రజాకలం న్యూస్) వైరా మున్సిపాలిటీ పరిధిలో రంజాన్ పండుగ జరుపుకోలేని నిరుపేద కుటుంబాలు ఆనందోత్సవాల మధ్య రంజాన్ పండుగ జరుపుకోవాలనే లక్ష్యంతో వైరా మున్సిపాలిటీ పరిధి లోని హాజ్రత్ అలి ఇబ్నే అబీ తాలిబ్ మసీదుకి సంభందించిన అల్ ఫలాహ్ యూత్ కమిటీ సభ్యుల కృషి. దాతల సహకారంతో విరాళాలు సేకరించి మున్సిపాలిటీ పరిధి లోని సుమారు 45 నిరుపేద కుటుంబాలను గుర్తించి అల్ ఫలాహ్ యూత్ కమిటీ అధ్యక్షుడు షేక్. మొహమ్మద్ రిజ్వాన్ ఆధ్వర్యంలో ఒక్కో నిరుపేద కుటుంబానికి 15 కేజీల బియ్యం, ఏడు రకాల నిత్యవసర వస్తువులతో పాటు కొంత నగదును రంజాన్ తోఫా కింద పంపిణీ చేశారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ మీరా సాహెబ్, యూత్ కమిటీ ఉపాధ్యక్షుడు షేక్ ఖలీల్, యూత్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ రహీం ఖురేషి, సెక్రటరీ పఠాన్ యాకుబ్ జానీ, ట్రెజరరీలు షేక్ సలీం, షేక్ నయీం, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనలపై నీళ్లు..

విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్ల ఏర్పాటు

- వాటర్ ప్లాంట్ ఏర్పాటులో అధికారుల చేతివాటం
- అనుమతులు పక్కన పెట్టి వసూళ్లకు తగ్గి
- మంచి నీటి కోసం మోసపోతున్న జనం

మెట్ పల్లి, ఏప్రిల్ 8 (ప్రజాకలం ప్రతినిధి) :: మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ నిబంధనలపై కొందరు వాటర్ ప్లాంట్ వ్యాపారులు నీళ్ళు చల్లుతున్నారు. తప్పని చెప్పి జరిమానా విధించాల్సిన అధికారులు తమ చేతులు మాముళ్ళతో తడుపుకుని విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి సహకరిస్తున్నారని మెట్ పల్లి డివిజన్ పరిధిలో జోరుగా ప్రచారం జరుగుతుంది. అక్రమ వాటర్ ప్లాంట్ పై స్థానికులు సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా మంచి నీటి కోసం జనం మోస పోతున్నట్లు తెలుస్తోంది.

విచ్చల విడిగా వాటర్ ప్లాంట్ల ఏర్పాటు...

మెట్ పల్లి డివిజన్ పరిధిలో మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్ పల్లి మండలాలలోని అన్ని గ్రామాల్లో, మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తూ కొందరు వ్యాపారులు డబ్బులు దండుకుంటున్నారు. వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ నిబంధనలు అనుసరించాల్సి ఉన్నప్పటికిని అవి ఏవి లేకుండానే అక్రమంగా వాటర్ ప్లాంటును ఏర్పాటు చేస్తూ తమ వ్యాపారాన్ని జోరుగా సాగిస్తున్నారు. ఎప్పటికప్పుడు సోదాలు చేస్తూ అక్రమంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లను సీజ్ చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

వాటర్ ప్లాంట్ ఏర్పాటులో అధికారులు చేతివాటం...

రోజు రోజం పెరుగుతున్న వాటర్ ప్లాంట్లలో పట్టణాల్లో మున్సిపల్ అధికారులు, గ్రామాల్లో రెవెన్యూ అధికారుల చేతివాటం జోరుగా జరగుతున్నట్లు తెలుస్తోంది. అన్ని రకాల అనుమతులు ఉంటేనే వాటర్ ప్లాంట్ ఏర్పాటు కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సిన అధికారులు ఎంతోకొంత డబ్బులు తీసుకుని అక్రమంగా ఏర్పాటు చేసుకున్న వాటర్ ప్లాంట్ను పట్టించుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. వాటర్ ప్లాంట్లను అక్రమంగా ఏర్పాటు చేస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదులను సైతం సంబంధిత అధికారులు పక్కన పెడుతున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మంచి నీటి కోసం మోసపోతున్న జనం...

పుట్టగొడుగుల్లా ఏర్పాటు చేస్తున్న వాటర్ ప్లాంట్లతో సామాన్య జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటర్ ప్లాంట్లో అధిక మొత్తంలో త్రాగునీటిని సక్రమంగా ఫిల్టర్ చేయడం లేదన్నా ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. దీనికి తోడు 20 లీటర్ల బాటిల్కు సుమారు రూ. 10 నుంచి రూ.15 వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పలు సందర్భాల్లో ఫిల్టర్ నీరు సరిగా లేదని ఫిర్యాదు చేసినప్పటికి వ్యాపారులు కూడా అధికారుల అండదండలతో రెచ్చిపోతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమంగా ఏర్పాటు చేసిన వాటరన్ ప్లాంట్లను మూసివేసి నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఉగాది కవిత

శోభకృతు నామ సంవత్సరాది
శోభాయమానమైన ఉగాది నిరుడు ఉగాది శుభము తెచ్చే ఉగాది శోభన
సంతరించె ఋతురాగాలు ప్రకృతి కృతులు
ఋతురాగాలు వసంత గానాలు శుభములు
మానవ జీవితంలో సుందరమైన కృతులు
ఆకృతులు శోభా తెచ్చు శోభ కృతు
అపురూపమైనది అమూల్యమైనది కాలం....
అరుదెంచుతుంది అందంగా సుందరంగా
అందిస్తుంది బహుమానంగా కొంగోత్త
సంవత్సరంగా చైత్ర మాసంలో వసంత లక్ష్మిగా
ఉగాది ఉత్సాహంగా గానముగా గమ్యంది...
దిశగా గమనం సాగాలని పయనం సాగాలని
శుభాకాంక్షలు తెలుపుతూ శుభారంభం చేసింది
ఉగాది రాముడు జన్మించిన చైత్రం లక్ష్మిగా
అరుదేంచు
వసంతం రామ లక్ష్మీల ఆగమనం రామలక్ష్మిగా ఉగాది ఉత్సవం ప్రకృతిలో లేలేత లాలిత్యం
లలితా దేవి వసంతం రూపులో.. నవరాత్రి ...
వసంత నవరాత్రులు నవ వసంతం ఆరంభము
రామ నామము అమ్మ నామము వారు ఆ బేధం
రామ నామము అవని అంతా మారు మ్రోగువేళ
కోయిలలు కూయువేళ... చిలుకలు రామ రామ
అన్న వేళ నూతన సంవత్సరాది ఉగాది అందరి
ఆకాంక్ష సుఖీభవ ....
పిల్లలు పాపలకు ఆటపాటలకు నవ్వులు పువ్వులకు
విద్యా బుద్ధులకు శతమానం బావ యువత ఆశలకు
వారి ఆశయాలకు పోటి పరీక్షలకు శిక్షణ రక్షణకు
కొలువు నెలవుకు విజయీభావ
అందరి బ్రతుకున పండుగ పబ్బాలకు ఇష్టం
సుఖాలకు కలిమి బలిమికి ఓర్పు నేర్పులకు
దిగ్విజయీభవ
అందరి మనసున శాంతి...సౌఖ్యం స్నేహం...
సేవలు భావం....
భాగ్యం... ప్రేమ... కరుణ సు సుస్థిరోభవ ఎండ వానలు
పాడి పంటలు గిరులుఝురులు పిల్ల పిచ్చుక
పశు సంపదలు సుప్రసన్నోభవ..
కోవెల.. కోయిల జాబిల్లి ...జావళ్లి వేకువ
వెన్నెల శుభము
సంత సం వరదోభవ పులుపు కారం ఉప్పు
వగరు చేదు తీపి షడ్రుచుల ఉగాది పండుగ
పచ్చడి సుముఖోభవ
పేదలు పెద్దలు రైతులు నేతలు యోగులు
యోగ్యుల సకల జనులకు సకల సృష్టికి ఆయుష్మాన్
భవ శతవసంతాలు శత హేమంతులు శత
శరత్తులు శత కార్తీకాలు శత సంవత్సరాలు
శతమానం భవ
శతమానం భవ సర్వేజన సుఖినోభవ
శోభకృతు శుభాకాంక్షలు

మద్దెల సరిత
గ్రామం: తొగర్రాయి
మండలం: దుగ్గొండి, జిల్లా :వరంగల్

ఖమ్మం నగరంలో మంత్రి పొంగులేటి పర్యటన

మధిర ఏప్రిల్ 8(ప్రజా కలం ప్రతినిధి) ఖమ్మం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నగరంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా 7వ డివిజన్ ఖానాపురంలో నూతనంగా నిర్మించిన కృష్ణుని గుడి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. అనంతరం బాలాజీనగర్ లోని అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు, కార్పొరేటర్లు మలీదు జగన్, దండా జ్యోతిరెడ్డి, పల్లెబోయిన చంద్రయ్య యాదవ్, లక్ష్మీ నారాయణ, స్వరూప, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య కి
మాతృ వియోగం

మధిర ఏప్రిల్ 8(ప్రజాకలం ప్రతినిధి)రంగా హనుమంతరావు బోనగిరి

నారాయణరావు ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాతృమూర్తి, శ్రీమతి సక్కుబాయి ఉదయం జగ్గయ్యపేటలో పరమపదించినారు. వారి పార్థివదేహానికి మధిర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా.హనుమంతరావు, నారాయణ బెస్ట్ ఫౌండేషన్ విద్యాసంస్థల చైర్మన్ బోనగిరి.నారాయణరావులు శ్రీమతిసక్కుబాయి ఆత్మ శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, పూలమాలవేసి నివాళులర్పించి ,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతులు తెలియజేశారు.

పోలీస్ స్టేషన్లో మందు పార్టీ చేసుకున్న హెడ్ కానిస్టేబుల్ సస్పెండ్

మెట్ పల్లి ఏప్రిల్ 8 (ప్రజా కలం ప్రతినిధి): మల్లాపూర్ మండల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ అశోక్ పై సస్పెన్షన్ వేటు వేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు మల్టీ జోన్ ఐజి రంగనాథ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోనీ పోలీస్ స్టేషన్ లో మార్చ్ 17న మద్యం సేవించారని సిబ్బందిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఉన్నతాధికారులు విచారణ ప్రారంభించారు. గతంలో ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్ లను సస్పెండ్ చేయగా మరి కొంతమంది ప్రమేయం ఉందని ఫిర్యాదుతో విచారణ చేసిన అనంతరం హెడ్ కానిస్టేబుల్ అశోక్ ను సస్పెండ్ చేసినట్లు మల్టీ జోన్-1ఐ.జి ఉత్తర్వులు జారీ చేశారు.

జగిత్యాలలో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల ఏప్రిల్ 8 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): రంజాన్ సందర్భంగా పట్టణంలోని మజీద్, ఈద్గా వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో చేపడుతున్న సౌకర్యాలను పరిశీలించి లైటింగ్ శానిటేషన్ తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని, తగినంత బ్లీచింగ్ చల్లాలని అన్నారు అలాగే ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ఈ పండుగను ముస్లిం సోదర సోదరీమణులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడానికి అన్ని రకాల సౌకర్యాలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దుర్గయ్య నాయకులు మన్సూర్ భాయ్, భారీ భాయ్, నీలం పెద్దులు పాల్గొన్నారు.

రాజారాంపల్లి గ్రామంలో ఉచిత గాలికుంటు నివారణ టీకాలు

ఎండపల్లి : ఏప్రిల్ 8 (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామంలో ఈరోజు 62 ఆవులు మరియు ఎడ్లకు 37 గేదెలకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగిందని పశు వైద్యాధికారిని డాక్టర్ పి శ్రీ ప్రియ తెలిపారు ఈ సందర్భంగా సిబ్బంది ఏ నాగరాజు కే కుమార్ ఏ రామ కుమార్ జి నవీన్ కే నారాయణ ఎం చంద్రయ్య పి లక్ష్మి పాల్గొన్నట్లు పశువైద్యాధికారిణి డాక్టర్ పి శ్రీ ప్రియ తెలిపారు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన డిసిసి కార్యదర్శి

రుద్రంగి, ఏప్రిల్ 08, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పోసిన వరి ధాన్యాన్ని డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉగాది మరుసటి రోజు నుండి ధాన్యం కొనుగోలు పక్రియ ప్రారంభం అవుతుందని, రైతులు అధైర్య పడవద్దని అన్నారు. ఈ రెండు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందన్న సమాచారంతో ధాన్యం తడిచి పోకుండా ఉండడానికి రైతులకు తాటిపత్రిలు అందించడం జరిగిందన్నారు. తప్ప తాలు పేరుతో కటింగ్ లు చేయకుండా ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు.

రుద్రంగిలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలి

రుద్రంగి, ఏప్రిల్ 08, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో క్రీడా మైదానం లేకపోవడంతో క్రికెట్ క్రీడాకారులు బస్టాండ్ ప్రాంతంలో క్రికెట్ ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ.. గ్రామస్థాయి, మండలస్థాయి, జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొంది ఎన్నో బహుమతులు గెలిచి గ్రామానికి ఎంతో గుర్తింపు తెచ్చామని, మేజర్ గ్రామపంచాయతీ అయినటువంటి రుద్రంగి లో క్రికెట్ మైదానం లేకపోవడంతో క్రీడాకారులు నిరాశ చెందుతున్నారని అన్నారు. గత 8 సంవత్సరాలుగా క్రికెట్ క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులకు చెప్పిన పట్టించుకోవడం లేదని అన్నారు. వేసవి సెలవులు కావడంతో యువత క్రీడాలు ఆడేందుకు ఆసక్తి చూపుతారు కాబట్టి ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ఎంపీ స్పందించి క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

కొండాపూర్ లో మక్కలు కొనుగోలు తూకంలో మోసం చేస్తూ రైతులకు పట్టుబడ్డ దళారి

ఎండపల్లి : ఏప్రిల్ 8 (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో నిన్న రాత్రిపూట ఓ దళారి రైతుల వద్ద మక్కలు జోకుతూ తూకంలో మోసం చేస్తూ ఒక బస్తాకు 62.3 కిలోలు ఉన్నాయి ఉండాల్సింది సంచి తో సహా 60 కిలోలు తూకంలో తేడా వస్తు రైతులకు పట్టుబడ్డ పెద్దాపురం గ్రామం ఆర్ సుదర్శన్ అనే దళారి మోసం చేశాడని రైతులు ఆవేదనతో ఆరుగాలం కష్టం చేసి ఇలాంటి దళారీల చేతిలో మోసపోయామని రైతులు తెలిపారు.

గాయత్రి లో ముందస్తు ఉగాది వేడుకలు

పెద్దపల్లి,ఏప్రిల్ 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో సోమవారం క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వేద పండితులు కొండపాక శ్రీనివాసాచార్యులు ఉగాది పండగ విశిష్టత,ఉగాది పంచాంగ శ్రవణం గురించి అందరికీ వివరించగా విద్యార్థులంతా ఆసక్తిగా విన్నారు. వేడుకల్లో పాల్గొన్న గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉగాది పచ్చడి అనేది షడ్రుచుల సమ్మేళనం అని,ఇది మానవ జీవితంలో ఎదుర్కొనే అన్ని రకాల అనుభూతులను ప్రతిబింబిస్తుందని అన్నారు. అంతేకాక పిల్లలకి సంపదను ఇవ్వడం ముఖ్యం కాదు సంస్కారం ఇవ్వడం అనేది చాలా ముఖ్యం అన్నారు. తద్వారా విద్యార్థులు భవిష్యత్ లో గొప్ప క్రమశిక్షణ కలిగిన పౌరులుగా జీవిస్తారని, పిల్లలకి పాఠశాల స్థాయి నుండే మన సంస్కృతి సాంప్రదాయాలు,పండగల యొక్క విశిష్టతను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కరస్పాండెంట్ రజనీ-శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి బాలలే భావి భారత

పౌరులు కాబట్టి అంతరించిపోతున్న భారత దేశ పురాతన సంస్కృతీ సంప్రదాయాల పట్ల పిల్లలకు కూడా అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఉగాది పండగ విశిష్టతను తెలిపేలా ముందస్తు ఉగాది సంబరాలను పాఠశాలలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ వేడుకల్లో తెలుగుదనం ఉట్టిపడేలా ఉన్న చిన్నారుల సంప్రదాయ వేషధారణ చూపరులను ఆకట్టుకుంది. పండగ గొప్పదనాన్ని గూర్చి 8వ తరగతికి చెందిన ఉట్నూర్ చక్రిక,తాళ్లపెల్లి దర్శ,9వ తరగతికి చెందిన బొజ్జ అక్షర లు తమదైన శైలిలో ఇచ్చిన ఉపన్యాసాలు అందరూ ఆసక్తిగా విన్నారు. విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు ఉగాది పండుగ విశిష్టతను తెలిపేలా ఉండి అందరినీ ఆకర్షించాయి. అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ విద్యార్థినీ విద్యార్థులకు,పోషకులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేసి క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్,రజియుద్దీన్, నవీన్,స్రవంతి,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు,పోషకులు పాల్గొన్నారు.

అక్రమంగా చేపలు పట్టే వారిపై చర్య చేపట్టాలి

- పాలితం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నేరెళ్ల స్వామి

పెద్దపల్లి,ఏప్రిల్ 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మండలంలోని పాలితం,గోపయ్య పల్లి గ్రామాల శివారులో ఉన్న పెద్ద చెరువు,పోతరాజు చెరువులలో అక్రమంగా చేపలు పట్టి విక్రయించుకుంటున్న వారిపై చర్య తీసుకోవాలని పాలితం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నేరెళ్ల స్వామి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం పాలితం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులతో కలిసి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు నేరెళ్ల స్వామి మాట్లాడుతూ పాలితం,గోపయ్య పల్లి గ్రామాలకు చెందిన 43 మంది మత్స్య కార్మికులు గత 40 సంవత్సరాలుగా పెద్ద చెరువు, పోతరాజు చెరువులలో చేపలు పట్టుకొని జీవిస్తున్నామని తెలిపారు. గోపయ్య పల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల మొండయ్య, నేరెళ్ల శ్రీనివాస్,నేరెళ్ల లక్ష్మయ్యలు గత మూడు సంవత్సరాలుగా సంఘానికి

తెలియకుండా అక్రమంగా చెరువులలోని చేపలను పట్టి విక్రయించుకుంటున్నారని ఆలోపించారు. ఇప్పటి వరకు వారు 8సార్లు చేపలు పట్టివిక్రయించుకున్నారని,వాటి విలువ సుమారు రూ. 20 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ విషయంపై జిల్లా మత్స్యశాఖ అధికారికి పలుమార్లు ఫిర్యాదు చేసిన అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ పక్కదారి పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి పెద్ద చెరువు,పోతరాజు చెరువుల నుండి అక్రమంగా చేపలు పట్టి విక్రయించుకుంటున్న నేరెళ్ల మొండయ్య,నేరెళ్ల శ్రీనివాస్,నేరెళ్ల లక్ష్మయ్య లపై చర్య తీసుకునివారి నుండి సంఘానికి రావలసిన రూ. 20 లక్షలను సంఘం ఖాతాలో జమ చేయించాలని,వారికి సహకరించిన జిల్లా అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రస్తుతం చెరువులలో నీరు తక్కువగా ఉన్నందున,చేపలు పట్టుకు నేందుకు పాలితం మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులను అనుతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలితం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాలతో రైతులకు నష్టం

- మున్సిపల్ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్

సుల్తానాబాద్,ఏప్రిల్ 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)మానేరు పరివాహక ప్రాంతాల్లో ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలతో రైతులకు నష్టం వాటిల్లుతోందని మున్సిపల్ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామంలో మానేరు పరిరక్షణ సమితి,అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని పెద్దపల్లి కొలిపాక శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. అనంతరం గట్టేపల్లి గ్రామ శివారులోని ఇసుక రీచ్ ను,నిలువ చేసిన ఇసుక కుప్పలను,ఇసుక తరలిస్తున్న వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వంట వార్పు కార్యక్రమంలో కొలిపాక శ్రీనివాస్ పాల్గొని,వడ్డించారు. ఈ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం పది సంవత్సరాలు పేద ప్రజల రక్త మాంసాలను పిండుకున్న ఘటనలు మరిచిపోయే లోపే,ఆ ఘటనలు మళ్లీ మళ్లీ గుర్తు చేసే విధంగా మానేరుపై ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన 12 ఇసుక రీచ్ లను రద్దు చేయాలని గట్టేపల్లి గ్రామంతో పాటు సుల్తానాబాద్,ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాలకు చెందిన రైతులు,ప్రజలు అనేక పోరాటాలు చేశారని,ప్రస్తుత ఎమ్మ ల్యే 11కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారని గుర్తు చేశారు. ఇసుకాసురులు గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను ధిక్కరించి,రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక

తవ్వకాలు జరుపుతున్నారని ఆరోపించారు. భారీ టిప్పర్ల ద్వారా ఇసుకను హైదరాబాద్ కు తరలిస్తూ,ట్రాక్టర్ల ద్వారా ఇసుక అమ్ముకునే స్థానికుల పొట్ట కొడుతున్నారని మండిపడ్డారు. ఇసుక తరలించడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి,బోర్లు,బావుల్లో నీరులేక పంట పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. సుల్తానాబాద్,ఓదెల,కాల్వ శ్రీరాంపూర్ మండలాల ప్రజలకు గుండె కాయలాంటి మానేరు నదిని కాపాడు కునేందుకు సుప్రీం కోర్టును ఆశ్రయించడమే కాకుండా ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామన్నవారు,మానేరుపై ఇసుక రీచ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన 20వేల మందితో అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. అంతకు ముందు కొలిపాక శ్రీనివాస్ ను మానేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మానేరు పరిరక్షణ సమితి,అఖిలపక్షం నాయకులు,తదితరులు,పాల్గొన్నారు.

ఘనంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్,ఏప్రిల్ 08:(ప్రజా కలం ప్రతినిధి) ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు సుల్తానాబాద్ అల్లు అర్జున్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ ఫ్యాన్స్ గాదం వినయ్,ప్రభాస్ ఫ్యాన్స్ మండల అధ్యక్షుడు చాతల శివలు మాట్లాడుతూ అల్లు అర్జున్ ఫ్యాన్స్ ఆశీస్సులతో మరెన్నో విజయాలు సాధించాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ రాబోయే కొత్త సినిమా పుష్ప 2 బ్లాక్ బస్టర్ కావాలని ఫ్యాన్స్ పక్షాన

జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మ దిన వేడుకలలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ వినయ్,కె శివ,అనిల్,సిహెచ్ సాయి, ఆకాష్,రాజు,ప్రదీప్,సతీష్,శివ,సందీప్, శ్రీను,ప్రశాంత్,లడ్డు,తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ ఏర్పాట్లు పూర్తి చేయాలి

- మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి, ఏప్రిల్ 8 (ప్రజాకలం ప్రతినిధి) :మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పవిత్ర రంజాన్ పండుగ పురస్కరించుకొని వెంకట్రావుపేట్ ఈద్గా మైదానంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ ఈద్గా మైదానంలో పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని పవిత్ర రంజాన్ పండుగ రోజు త్రాగునీరు ఏర్పాటు చేయాలని నమాజ్ కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ ముజీబ్, నరసయ్య పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఆక్రమనకు గురికాకుండా అటవీ భూమిని కాపాడండి

రుద్రంగి, ఏప్రిల్ 08, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామ పరిధిలోని అటవీ భూమిని కాపాడాలని గ్రామస్థులు సోమవారం రాజన్న సిరిసిల్లా, కరీంనగర్ డీఎఫ్ఓ బాలమని, ఎఫ్ఆర్ఓ వేణుగోపాల్ కు వినతి పత్రం అందజేసారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అటవీ భూమిని అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని, వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, అలాగే అటవీ భూమిని కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వైస్ ఎంపీపీ పిసరి భూమయ్య, జక్కు మోహన్, మాజీ ఉప సర్పంచ్ చందరాజేశం, నాయిని రాజేశం, తుం జలపతి, రాజారాం, జుల భూమయ్య, జుల దిలీప్, జక్కుల బ్రహ్మానందం, జెలెందర్, గంగాధర్, మహేష్ తదితరులు ఉన్నారు.

ఇసుక రీచ్ ల అనుమతులను రద్దు చేయాలి

- పరిశీలనా అధికారికి వినతి పత్రం అందజేసిన మానేరు వాగు పరివాహక రైతులు,గ్రామస్తులు

పెద్దపల్లి,ఏప్రిల్ 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ప్రభుత్వం అనుమతి ఇచ్చిన ఇసుక రీచ్ లను వెంటనే రద్దు చేయాలని మానేరు వాగు పరివాహక రైతులు,గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో పరిశీలనా అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మానేరు పరివాహక గ్రామాల రైతులు,గ్రామస్తులు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని,కిష్టంపేట,మీర్జంపేట,మొట్లపల్లి గ్రామంలో ఇసుక రీచ్ ల వల్ల భూగర్భ జలాలు ఎండిపోయి తాగు నీటి సాగునీటి కష్టాలు ఏర్పడతాయని,ప్రభుత్వం అనుమతి ఇచ్చిన ఇసుక రీచ్ లను వెంటనే రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మానేరు వాగు పరివాహక రైతులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

శివాలయం లో పంచామృతాలు, ఏకాదశ రుద్రాభిషేకాలు

మెట్ పల్లి ఏప్రిల్ 8 (ప్రజా కలం ప్రతినిధి): పటణం లోని ఓంకారేశ్వర స్వామి దేవలయం లో సోమవారం సోమవతి అమావాస్య సందర్భంగాశ్రీ గురుదత్త బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో లోకకళ్యాణార్థం శ్రీ ఓంకారేశ్వర స్వామికి విశేష అభిషేకాలు చెరుకు రసం ,మామిడి వల్లరనము, విశేష పలాభిషేకము, పంచామృతాలు ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు బ్రహ్మశ్రీ నారంభట్ల హరిప్రసాద్ శర్మ, ఉపాధ్యక్షులు దోమకొండ సత్య కృష్ణ ప్రసాద్ శర్మ, కార్యదర్శి మేడిపల్లి కృష్ణ శాస్త్రి, కోశాధికారి మునుగోటి రవికుమార్ శర్మ ,సంఘ సభ్యులు అరుణ్ శర్మ ,మహేష్ శర్మ, మోహిత భరద్వాజ శర్మ, శరత్ చంద్ర శర్మ , రాఖేశ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

రాజక్కపల్లె గ్రామంలో ఉచిత గాలికుంటు నివారణ టీకాలు

ఎండపల్లి : ఏప్రిల్ 8 (ప్రజాకలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలం రాజక్కపల్లె గ్రామంలో 68 ఆవులు మరియు ఎడ్లు 59 గేదలకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగిందని పశు వైద్యాధికారిని డాక్టర్ పి శ్రీ ప్రియ తెలిపారు ఈ సందర్భంగా సిబ్బంది ఏ నాగరాజు కే కుమార్ ఏ రామ్ కుమార్ జి నవీన్ కె నారాయణ ఎం చంద్రయ్య పి లక్ష్మి పాల్గొన్నారు అని పశు వైద్యాధికారిని డాక్టర్ పి శ్రీ ప్రియ తెలిపారు

జలుబు చేసిన జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి

అందుబాటులో ఉండని వైద్యులు, అందని వైద్యం - నిధులు ఉన్న నిరుపయోగంగా సౌకర్యాలు

నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలని డిమాండ్ - షేక్ సాబిర్ అలి,సామాజిక కార్యకర్త

కరీంనగర్ ఏప్రిల్8 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): జమ్మికుంట ప్రభుత్వ 30వడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని రోగులకు అదనపు సౌకర్యాల ద్రుష్ట్య గతంలో ఆధునికరించటం జరిగింది. ఈ ఆసుపత్రికి చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి నిత్యం అత్యవసర మరియు దీర్ఘకాలిక మరియు డయాగ్నస్టిక్ మరియు ప్రసూతి సంబంధిత వైద్యం విషయమై వందలాది మంది రోగులు వారి బంధువులు వస్తుంటారు. కానీ అధికారుల పర్యవేక్షణ లోపం మరియు వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఇక్కడ పూర్తిస్థాయి వైద్య సేవలు, సౌకర్యాలు అందుబాటులో లేక రోగులు మరియు వారి బంధువులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందులో రోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేందుకు వైద్యులకు స్టాఫ్ క్వార్టర్స్ అందుబాటులో ఉన్న కూడా విధుల్లో ఉండి కూడా వైద్యులు అందుబాటులో లేని కారణంగా సకాలంలో వైద్యం అందక రోగులు ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసిన దుస్థితి. మరీ ముఖ్యంగా మార్చురి నిర్వహణ సరిగా లేక పోస్టుమార్టం కోసం సైతం ఆసుపత్రి డ్రెస్సింగ్ సిబ్బంది మరియు అటెండర్ లపై ఆధారపడాల్సిన దుస్థితి. ఈ సందర్భంగా వైద్య విధాన పరిషత్ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగా సరైన మానిటరింగ్ సిస్టం లేక ఆసుపత్రికి వెచ్చించాల్సిన నిధులలో సైతం అక్రమాలు జరుగుతున్నాయని జమ్మికుంట ప్రజలు వాపోతున్నారు.

ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరపాలి

- షేక్ షాబీర్ అలీ సామజిక కార్యకర్త.

ప్రభుత్వ పెద్దలు ఉన్నతాధికారులచే క్షేత్ర స్థాయిలో విచారణ జరిపిస్తూ బాధ్యులపై శాఖపరమైన చర్యలతో పాటు ఆసుపత్రిని అప్గ్రేడ్ చేస్తూ ఆసుపత్రి యందు రోగులకు వారి బంధువులకు పూర్తిస్థాయి సేవలను కల్పించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో ఆసుపత్రి అభ్యున్నతి మరియు రోగుల అవసరముల దృష్ట్యా రిలే దీక్షల ద్వారా సమస్యల సాకారానికీ ఉద్యమిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అని అన్నారు.

అక్రమంగా మొరం తరలిస్తే కఠిన చర్యలు

- మెట్ పల్లి ఎస్సై ఏం. చిరంజీవి

మెట్ పల్లి ఏప్రిల్ 8 (ప్రజాకలం ప్రతినిధి): అక్రమంగా మొరం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మెట్పల్లి ఎస్సై ఏం చిరంజీవి అన్నారు. సోమవారం రోజు అక్రమంగా తరలిస్తున్న మూడు మొరం ట్రాక్టర్లు పట్టుకొవడం జరిగిందని, తగు చర్యల నిమిత్తం మెట్ పల్లి ఎమ్మార్వో కు పంపనైనది అని తెలిపారు .

పాఠశాల అభివృద్ధిలో అమ్మ ఆదర్శ కమిటీలదే కీలక పాత్ర

- ఎంఈఓ రత్నమాల

- వేసవిలోగా బడుల్లో మౌలిక సదుపాయాల కల్పన

ఏప్రిల్ 08, ఖానాపూర్ మండలం ప్రజాకలం ప్రతినిది : ఖానాపూర్ మండలం పాఠశాల్లో మౌలిక సదుపాయల కల్పన లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలదే కీలక పాత్ర అని ఎంఈఓ రత్నమాల అన్నారు. సోమవారం స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో ఎంఎన్ఓ చరణ్ సింగ్, ఏపీఎం సుధాకర్ , ఏఈ శోభన్ లతో కలిసి హెచ్ఎం, చైర్పర్సన్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి చరణ్ సింగ్ మాట్లాడుతూ పాఠశాల నిర్వహణతో పాటు విద్యాభివృద్ధిలో అమ్మ కమిటీలదే పూర్తి భాద్యత అన్నారు. వివో అధ్యక్షురాలు చైర్పర్సన్ వ్యవహరించడం తో గ్రామంలోని మహిళా సాధికారత తో పాటు విద్యా సాధికారతా రెండు నెరవేరుతాయని అన్నారు. పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను వివో కమిటీల ఆద్వర్యంలో ఏర్పాటు చేసుకొని ప్రతి పాఠశాలను బాగు పర్చే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ నూతన విధానంని ఏర్పాటు చేసిందన్నారు. అటు పిమ్మట ఏపీఎం సుధాకర్ మాట్లాడుతూ ఖానాపూర్ మండల విద్యాభివృద్ధికి తమ మండల సమాఖ్య తరపున అన్ని రకాల సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. ఏఈ శోభన్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు కంపోనెంట్ వారిగా కేటాయించిన నిధుల వివరాలు వారికి తెలియజేశారు. అమ్మ కమిటీ తీర్మానం ప్రకారం ఎస్టిమేషన్ చేసుకొని వివరాలు సాధ్యమైనంత త్వరగా అందించాలని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా అకౌంట్ ప్రక్రియ పూర్తి చేసి వెంటనే కార్యాలయంలో నివేదించాలని, ఈ వేసవిలోనే అన్ని రకాల పనులు పూర్తి చేసేలా కమిటీ చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల హెచ్ఎం లు ,చైర్పర్సన్ లు , సెర్ప్ సీసీ లు ఫాల్గొన్నారు.

విద్యుత్ మోటార్ల దొంగ అరెస్ట్

20 వ్యవసాయ విద్యుత్ మోటార్లు - టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్రవాహనం స్వాధీనం

సుల్తానాబాద్,ఏప్రిల్ 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)మండలాల్లోని పలు ప్రాంతాల్లో వ్యవసాయ విద్యుత్ నీటి మోటార్లను దొంగలించిన వ్యక్తిని ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ గజ్జి కృష్ణ వెల్లడించిన వివరాల ప్రకారం కొత్తపల్లి, మీర్జంపేట గ్రామినికి చెందిన గోపు సంపత్ తాపీ మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం సాగించే వాడని, జల్సాలకు అలవాటు పడ్డ సంపత్ వచ్చే డబ్బులు సరిపోక పోవడంతో దొంగతనాలకు అలవాటు పడ్డాడని,గత కొన్ని సంవత్సరాలుగా వివిధ రకాల దొంగతనాలకు పాల్పడుతున్నాడని,సంపత్ పై ఇంత వరకు16 కేసులు నమోదైనట్లు వివరించారు. ఆదివారం మధ్యాహ్నం గుంపుల బ్రిడ్జీ సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా పోలీసులను చూసి ద్విచక్ర వాహనంపై పారిపోతుంటే అనుమానంగా పోత్కపల్లి పోలీసులు వెంబడించి పట్టుకుని విచారించగా దొంగతనం విషయాలు తెలిసాయని, రైతులు మానేరు వాగు ఎస్సారెస్పీ కాలువల మీద బావులకు అమర్చుకున్న విద్యుత్ మోటార్లను రాత్రి వేళల్లో దొంగిలించి తన ఇంట్లో పెట్టుకునే వాడని,డబ్బులు అవసరం ఉన్నపుడల్లా మోటార్లను జమ్మికుంట,వరంగల్ పట్టణాల్లో అమ్మేవాడని ఏసీపీ వివరించారు. దొంగలించిన 20 విద్యుత్ మోటార్లు,ఒక టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్రవాహనాన్ని పోలీసులు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు.

నేరస్తున్ని పట్టుకోను టలో కృషి చేసిన సుల్తానాబాద్ సీఐ జినుబ్బా రెడ్డి,పోత్కపల్లి ఎస్సై జి.అశోక్,ఏ ఎస్సై తిరుపతి,సిబ్బంది రత్నాకర్,నల్లవెల్లి సుధాకర్,రాజేందర్ లను ఏసీపీ అభినందించారు.

స్థానికులనే పెద్దపల్లి ఎంపీ ఎన్నికల్లో గెలిపించాలి

పెద్దపల్లి,ఏప్రిల్ 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో స్థానిక అభ్యర్థులనే ఎంపీగా గెలిపించాలని కమాన్ పూర్,మంథని మండలాల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్,కొండ రవీందర్,సీనియర్ నాయకులు బడికెల సతీష్,భూపెల్లి నరేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు తప్ప ఎవరికైనా ఓటేయాలని కోరారు. గడ్డం కుటుంబం పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలో సామాన్య కుటుంబాల నుండి వచ్చే స్థానిక నాయకత్వాన్ని ఎదగనివ్వడం లేదని ఆరోపించారు. స్థానికేతరుడైన వంశీ జనరల్ స్థానాల్లో పోటీ చేయాలని సూచించారు. వంశీకి వ్యతిరేకంగా ఎస్సీలు పని చేయాలని కోరారు.

ఓటరు నమోదు దరఖాస్తు సమర్పణకు ఏప్రిల్ 14 తుది గడువు

- పెద్దపల్లి శాసనసభ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి,ఆర్డీఓ బి.గంగయ్య

పెద్దపల్లి,ఏప్రిల్ 08:(ప్రజా కలం ప్రతినిధి) ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవడానికి ఏప్రిల్ 14 తుది గడువని పెద్దపల్లి పార్లమెంటరి నియోజకవర్గం పెద్దపల్లి శాసనసభ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి,ఆర్డీఓ బి.గంగయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 1,2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరును సరిచూసుకోవాలని,ఓటరు జాబితాలో తమ పేరు లేని పక్షంలో ఏప్రిల్ 14 లోగా ఎన్.వి.ఎస్.పీ పోర్టల్,ఓటర్ హెల్ప్ లైన్ పోర్టల్,ఫారం 6 నింపి ఏప్రిల్ 14 లోగా సంబంధిత బూత్ స్థాయి అధికారికి దరఖాస్తు అందజేసి ఓటు హక్కు పొందాలని,ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు రాబోయే పార్లమెంటు ఎన్నికలలో తమ ఓటు హక్కు ఉపయోగించుకోవాలని బి.గంగయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గోప్యంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ముఠా అరెస్ట్

ఏప్రిల్08, మహబూబాబాద్ జిల్లా ప్రజా కలం ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లోని తట్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పిల్లిగుండ్ల తండాలో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠాను గుట్టు రట్టు చేశారు వైద్యశాఖ అధికారులు ,కురవి పోలీసులు. భూక్యా శివ అనే వ్యక్తి ఇంటి వద్ద స్త్రీలకు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తుండగా చాకచక్యంగా వ్యవహరించి ఆరుగురు ముఠా లోని నలుగురిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోగా ఇద్దరు ఆర్.ఎం.పీ లు పరారి లో ఉన్నారు. లింగ నిర్ధారణ చేసే స్కాన్ మిషన్,4 సెల్ ఫోన్ తో పాటు ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా ఒక్కో స్కానింగ్ కి 6 నుంచి 8 వేల రూపాయలు వసూలు చేస్తున్నట్టు సమాచారం. గతంలో వీరి మీద ఖమ్మం సూర్యాపేటలో ఇదే తరహా కేసులు నమోదు అయినట్లు పోలీసులు స్పష్టం చేశారు. ఈ దందా ఎప్పటి నుంచి నడుస్తుంది? ఇప్పటివరకు ఎంత మందికి లింగనిర్ధారణ చేశారు? అనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు.

భావి భారత నిర్మాణానికి సంస్కృతి సంప్రదాయాలు ఎంతో ప్రాముఖ్యం

- వేద వ్యాస పాఠశాల కరెస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్

- పాఠశాలలో అంబరాన్నంటిన ముందస్తు ఉగాది సంబరాలు

కాల్వ శ్రీరాంపూర్,ఏప్రిల్ 08:(ప్రజా కలం ప్రతినిధి)భావి భారత నిర్మాణానికి సంస్కృతి సంప్రదాయాలు ఎంతో ప్రాముఖ్యమని వేద వ్యాస పాఠశాల కరెస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని వేదవ్యాస ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో సోమవారం ముందస్తు తెలుగు సంవత్సరాది,శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ దేవామనులు గణపతి పూజ నిర్వహించి ఆంగ్ల సంవత్సరము,తెలుగు సంవత్సరాల మధ్య గల వ్యత్యాసాన్ని విద్యార్థినీ,విద్యార్థులకు వివరించరు. అలాగే మన పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉంటాయని,ప్రతి ఒక్కరూ మన సంస్కృతి సాంప్రదాయాన్ని గౌరవించి భావి భారత నిర్మాణానికి భాద్యులు కావాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం ఉగాది పచ్చడి ప్రాశస్త్యం తెలియపరుస్తూ విద్యార్థులకు ఉగాది పచ్చడి,స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేదవ్యాస హైస్కూల్ డైరెక్టర్ గుర్రం దివాకర్,ప్రిన్సిపల్ కోట సదయ్య, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం సిహెచ్ దేవామణి,ఎన్ జమున,జి లావణ్య,బి రమ్యశ్రీ ,ఎం శ్రీకాంత్,ఎం శ్రీలేఖ,డి స్వాతి,పి శ్వేత,ఎండి రహీం పాషా,టీ జోత్నాదేవి,ఎం నిహారిక,అశోక్,స్వరూప,రాములు,బద్రి,రాజలింగు తో పాటు పెద్ద మొత్తంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సంపేటకు మెడికల్ కాలేజీ రావడం సంతోషనీయం

- ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుకు నేషనల్ మెడికల్ కౌన్సిల్ గ్రీన్ సిగ్నల్...

- ఈ విద్యా సంవత్సరం 2024-25 నుండే తరగతులు ప్రారంభం...

- మాజీ ఎమ్మెల్యే పెద్ది..

ఏప్రిల్ 08, నర్సంపేట ప్రజాకలం ప్రతినిది : NMC గుర్తించిన జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల జాబితాలో రూరల్ ప్రాంతమైన మన నర్సంపేట ఉండడం ఎంతో గర్వకారణం అని మాజీ ఎమ్మెల్యే పెద్ది అన్నారు ...గతంలో ముందస్తు చూపుతో 250 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిదశకు తీసుకురావడం వల్లే నేడు నర్సంపేటకు NMC గుర్తింపుతో మెడికల్ కాలేజి ఏర్పాటుకు అనుమతులు వచ్చాయి... కేసీఆర్ ప్రభుత్వంలో నేను మెడికల్ కాలేజీని మంజూరు చేపించి నప్పుడు 100 సీట్లతో అనుమతులను తేవడం జరిగింది అన్నారు మాజీ ఎమ్మెల్యే పెద్ది.కానీ నేడు 50 సీట్లతో ప్రారంభిస్తున్నట్లు పలు వార్తలు వినిపిస్తున్నాయి, తద్వారా భవిష్యత్తులో PG సీట్ల అడ్మిషన్లలో వెనుకబడే అవకాశాలు ఎక్కువఉన్నాయ్... కొత్త ప్రభుత్వం వచ్చి 4 నెలలైన దీనిపై ఇప్పటివరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించిన దాఖలాలు లేవు...మెడికల్ కాలేజి వసతుల విషయంలో పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే... కాబట్టి గతంలో 100 సీట్లు ఉన్నట్టే ఇప్పుడు కూడా 100 సీట్లతోనే తరగతులు ప్రారంభించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము... కాలేజి ఏర్పాటుకు తగు కృషి చేసిన జిల్లా యంత్రాంగం, స్థానిక కలెక్టర్, రాష్ట్ర వైద్యశాఖ అధికారులందరికీ మాజీ ఎమ్మెల్యే పెద్ది కృతజ్ఞతలు తెలిపారు ... ఈ విద్యా సంవత్సరం నుండే తరగతులు ప్రారంభమవతున్న శుభవేళ, నర్సంపేటలో అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలని కోరుతున్నాను.

మతిస్థిమితం లేని వృద్ధురాలిని బంధువుల వద్దకు చేర్చిన ఆర్కే ఫౌండేషన్

మధిర ఏప్రిల్ 8(ప్రజా కలం ప్రతినిధి) మధిర కొన్ని రోజుల క్రితం అంబేద్కర్ సెంటర్ వద్ద అపస్మారక స్థితిలో ఉన్న గుర్తు తెలియని వృద్ధురాలిని స్థానికుల సమాచారం మేరకు మధిర టౌన్ ఎస్సైసంధ్య మరియు ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమం నిర్వాహకులు డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ లు తగు వైద్య చికిత్సలు అందించి ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమానికి తరలించగా. అదే క్రమంలో సోషల్ మీడియాలో గుర్తు తెలియని వృద్ధురాలి వార్త విన్న బంధువులు పెద్దాపురం గ్రామానికి చెందిన మొగలాబీగా గుర్తించి ఆర్కే ఫౌండేషన్ వారిని మరియు మధిర టౌన్ పోలీసు వారిని సంప్రదించి వారి కుమార్తె అల్లుడు నాగూర్ బి కాశీం షరీఫ్ లు వృద్ధురాలు మొగలాబి నీ వారి స్వగ్రామం తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా అత్యంత దినస్థితిలో రోడ్డుపై ప్రాణాపాయ స్థితిలో ఉండగా కాపాడిన ఆర్కే ఫౌండేషన్ వారికి మధిర టౌన్ ఎస్సై సంధ్య బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు.

వివిధ పార్టీలనుండి కాంగ్రెస్ పార్టీ లో బారీగా చేరికలు

- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే నాయిని నర్సింహా రెడ్డి

ఏప్రిల్ 8 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/హన్మకొండ) వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 11 డివిజన్ నుండి పలువురు బిఆర్ఎస్ నాయకులు, డివిజన్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు పోతన నగర్ లో మడకట్ల సుకుమార్ నివాసంలో కందుల సృజన్ కాంత్ ఆధ్వర్యంలో గౌరవ వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరార్. ఈ సందర్భంగా వారికీ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిమాట్లాడుతూఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మొన్నటి ఎన్నికల వరకు ప్రజలను మోస పూరిత మాటలతో మభ్యపెడుతూ కాలం వెల్లదీశారని అన్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాపాలన సాధ్యమని తెలిసి ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ముఖ్య నాయకులు, మెడకట్ల సుకుమార్, మహమ్మద్ రబ్బాని, గడ్డం రమేష్, బయ్య వెంకటేష్ వర్మ, చంద్రగిరి నాగార్జున, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, బిన్ని లక్ష్మణ్ కార్పొరేటర్లు చీకటి శారద ఆనంద్, సయ్యద్ రజాలి విజయశ్రీ,, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, నాయకులూ నలుబోల సతీష్, సదానందం గారు, గన్నారపు కమల్ గారు,ఉమా గౌడ్ గారు, ఇల్లందుల సుభద్ర గారు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు

కూకట్ పల్లి సీనియర్ నాయకులు గొట్టేముక్కుల పద్మారావుతో పట్నం మహేందర్ రెడ్డి భేటీ

-పార్టీ లోకి రావాల్సిందిగా ఆహ్వానం

కూకట్ పల్లి, ఏప్రిల్ 08, ప్రజా కలం ప్రతి నిధి:

మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి సోమవారం కూకట్ పల్లి సీనియర్ నాయకులు గొట్టుముక్కుల పద్మారావుతో భేటీ అయ్యారు.

పద్మారావును మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి పద్మారావు సానుకూలంగా స్పందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భేటీలో భాగంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఎన్నికల వ్యూహాలు, జరుగుతున్న పరిణామాలపై సుధీర్ఘంగా చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ , మేకల మైఖేల్, మహిళా నాయకురాలు దుర్గారాణి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలకు డెస్క్ లను బహుకరణ

సత్యసాయి సభ్యులు కెవిఎస్ సాయికుమార్ రోటరీ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు విక్రమ్ మెహత

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 08.

పాఠశాల అభివృద్ధి కోసం సౌకర్యాలు కల్పించి పేద విద్యార్థులకు విద్యను అందించాలని సంకల్పంతో బేగంపేట హైదరాబాద్ సత్యసాయి సభ్యులు కెవిఎస్ సాయికుమార్, రోటరీ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు విక్రమ్ మెహత ప్రాథమిక పాఠశాలలకు డెస్కు బహుకణ చేయడం జరిగిందని ఆరేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొత్తం రెడ్డి, రాయపోల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ అన్నారు. సోమవారం రాయపోల్ ప్రాథమిక పాఠశాల, ఆరెపల్లి ప్రాథమిక పాఠశాలకు డిస్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులే విద్యను అభ్యసిస్తారని వారందరికీ ప్రభుత్వం కల్పించే సార్వత్రిక ప్రాథమిక విద్య పూర్తి స్థాయిలో అందడానికి తమ వంతు సహకారంగా బేగంపేట హైదరాబాద్ సత్యసాయి సేవా సమితి, రోటరీ క్లబ్ కృషి చేయడం అభినందనీయమన్నారు. రాయపోల్ ప్రాథమిక పాఠశాల (65), ఆరేపల్లి ప్రాథమిక పాఠశాల (16), అదేవిదంగా గజ్వేల్ మండలం సంగుపల్లి ప్రాథమిక పాఠశాలకు (20) డెస్కులు అందించడం జరిగిందన్నారు. ఈ డెస్కులు అందించడానికి సహకారం అందించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ తులసిదాస్ కి అదేవిదంగా బేగంపేట హైదరాబాద్ సత్యసాయి సేవాసమితి సాయికుమార్, రోటరీ క్లబ్ వ్యవస్థాపకులు విక్రమ్ మెహతాలకు ఆరెపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యంరెడ్డి, రాయపోల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా, సంగువల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

సబ్బుబిళ్ల మీద ఉగాది చిత్రం వేసిన రామకోటి రామరాజు

గజ్వేల్:08 ఏప్రిల్ 2024 (ప్రజా కలం ప్రతినిధి)

శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని ఉగాది చిత్రాన్ని సబ్బుబిళ్ల మీద అద్భుతంగా చిత్రించి శుభాకాంక్షలు తెలిపారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ క్రోధి నామ సంవత్సరం అందరికి శుభాకాంక్షలు కలగాలని, తీపి చేదు కలిసిందే జీవితం. కష్టం, సుఖం తెలిసిందే జీవితం. ఆ జీవితంలో ఆనందోత్సవాలన్ని పూయించేందుకే ఈ సంవత్సరం వస్తుందన్నారు.

కాంగ్రెస్ లో చేరిన శ్రీశైలం గౌడ్

హైదరాబాద్ : బీజేపీ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ కాంగ్రెస్‌లో జాయిన్ అయ్యారు. పార్టీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఓ సారి ఆయన స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారు. ఆ ప్రాంతంలో గట్టి పట్టుకున్న నేత కూడా. మాస్ లీడర్‌గా కూన శ్రీశైలంగౌడ్ మాంచి పేరుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కుత్బుల్లాపూర్‌లో రెండో స్థానంలో నిలిచారు. ఆయనకు లక్షకు పైగా ఓట్లు వచ్చాయికుత్బుల్లాపూర్‌లో ఓడిపోయిన ఆయన.. మల్కాజిగిరి లోక్ సభ టిక్కెట్ ను ఆశించారు. కానీ ఆ సీటును ఈటల రాజేందర్ కు ఇచ్చారు. అప్పట్నుంచి ఆయన అసంతృప్తిగా ఉన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలు మైనంపల్లి హన్మంతరావు, పట్నం మహేందర్ రెడ్డి తదితరులు కూన శ్రీశైలం ఇంటికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించారు. 1992 నుంచి యూత్ కాంగ్రెస్‌లో ఉన్న ఆయన 2009లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ రాకపోవడంతో ఇండిపెడెంట్ గా పోటీ చేశారు. ప్రజల మద్దతుతో గెలిచారు. కుత్బుల్లాపూర్ నుంచి ఎమ్మెల్యేగాఉన్నారు. 2021లో బీజేపీలో చేరి 2023లో కుత్బుల్లాపూర్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ టికెట్ ఆశించిన కూన శ్రీశైలంకు పార్టీ మొండి చేయి చూపింది. దీంతో ఆయన గత కొద్ది రోజులుగా పార్టీపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్ కార్యాచరణపై తన అనుచరులతో సమావేశం నిర్వహించిన ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోనే కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఉంది.

అసెంబ్లీకి రాలేదు..పంటపొలాలలో తిరుగుతున్న కేసీఆర్

మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరారాబాద్ : ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పంట పొలాల సందర్శనకు బయలుదేరారు. శాసనసభ సమావేశంలో చర్చకు రాకపోయినా ప్రతిపక్ష నాయకుడిని అనే బాధ్యత తో పంట పొలాలు తిరుగుతున్న మీకు మా ప్రభుత్వం తరఫున పంట పొలాలకు ఇబ్బంది ఉంటే చూపెట్టండని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. భూగర్భ జలాలు అడుగంటాయి.. రైతులకు నష్టం జరిగిందంటే వర్షాభావ పరిస్థితులే కారణం. ప్రాజెక్టులో పై మీరు ఎప్పుడు చర్చకు రమ్మన్న రావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీరు అధికారం నుండి దిగేనాటికి ఉన్నప్పుడు ఇప్పుడు ప్రాజెక్టుల వారీగా నీటి లభ్యత నీటి నిల్వలు పై చర్చిద్దామని అన్నారు. ఈరోజు తాగు ,సాగు నీటికి వాటిని ఎలా వాడమో స్పష్టంగా చెప్పడానికి ,చర్చ చేయడానికి సిద్ధంగా ఉన్నాం. కరువు కాంగ్రెస్ తెచ్చింది అంటే మీరు అనుభవజ్ఞులు ..ఇలా అర్థం లేకుండా మాట్లాడడం సరికాదు. కరువుకు బీఆర్ఎసో ,కాంగ్రెస్ కారణం కాదు. మీరు రాజకీయంగా నిజంగా బీజేపీ తో లేనట్లయితే తెలంగాణ ప్రయోజనాలు రైతుల ప్రయోజనాలను కాపాడినట్లయితే కాంగ్రెస్ పార్టీ కేంద్రం మీద ఒత్తిడి తేవడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.. మీరు రండి కలిసి వెళదాం. ఉత్తర భారతంలో ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ఆదుకున్నటువంటి సంఘటనలు అనేకం ఉన్నాయి. తెలంగాణలో నీటి లభ్యత, భూగర్భ జలాలు అడిగినటువంటి అనేక సంఘటనలు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి మీరు కూడా రావలసిందిగా కోరుతున్నాం.. భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యుడు ఏది పడితే అది మాట్లాడుతున్నాడు.. రైతుల దగ్గర మొసలి కన్నీరు కారుస్తూ దీక్షలు చేస్తున్నాడు. మీరు కూడా రండి దీక్ష గల్లీలో కాదు ఢిల్లీలో నరేంద్ర మోడీ దగ్గర చేయాలి. మోడీ తెలంగాణ విభజన హామీలు అమలు చేయలేదు తెలంగాణ రైతన్న ఆదుకునే ప్రయత్నం చేయలేదు. తెలంగాణకు జాతీయ ప్రాజెక్టు ఇయ్యలేదు మీరు ఎప్పుడు అడగలేదు. మీకు జాతీయ ప్రాజెక్టు అడిగే ధైర్యం కూడా లేదు. రైతుల ప్రయోజనాల గురించి మీరు ఆలోచిస్తే కాంగ్రెస్ పార్టీతో కలిసి తెలంగాణ ప్రయోజనాలను నరేంద్ర మోడీ దగ్గర అడుగుదాం. మాకు కేంద్రంతో కొట్లాడి ఆలోచన లేదు ఎటువంటి భేషాజాలం లేదు కేంద్రం సహకారం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. మధ్యవర్తిగా అధికారంలో ఉన్న పార్లమెంట్ సభ్యుడిగా మీరు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మిగతా నాయకత్వం ముందుకు రండి.. రాష్ట్ర ప్రయోజనాల దృశ్యా కేంద్రంపై ఒత్తిడి తేవడానికి కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తున్నా. కెసిఆర్ పర్యటన చేసుకోవచ్చు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వానికి సూచనలు చేసే అవకాశాన్ని ఇస్తున్నాం. నియంతృత్వంగా ఎక్కడ వి. వహరించడం లేదు స్వేచ్ఛగా తిరగవచ్చు. మా అధికారులు కూడా మీకు సహకరిస్తారు. కాంగ్రెస్ పార్టీ గా డిమాండ్ చేస్తున్న మీరు పొలాల్లోకి వెళ్లి అక్కడ ఇక్కడ ఎండిపోయిన వాటిని కోసుకొచ్చి రోడ్లమీద వేసి రాజకీయ నాయకుడు హోదాకు తగిన విధంగా బిహేవ్ చేయడం లేదని అన్నారు.

బీరు.. ఫుల్ డిమాండ్

హైదరాబాద్ : సమ్మర్ వచ్చిందంటే చాలు.. కూల్ కూల్ ఐస్ క్రీంలు, కూల్ డ్రింకులకు ఎంత డిమాండ్ ఉంటుందో.. అంతకు రెట్టింపు డిమాండ్ బీర్లకు ఉంటుంది. సాధారణంగా మద్యం ప్రియుల్లో ఒకరికి విస్కీ ఇష్టమైతే మరొకరికి బ్రాండీ నచ్చుతుంది.. ఇంకొకరికి వొడ్కా నచ్చుతుంది. ఇలా ఒక్కొక్కరికీ ఒక్కో రకం ఇష్టముండగా.. వేసవి వచ్చేసరికి మాత్రం మద్యంప్రియులంతా చల్లచల్లని బీర్లకే జై కొడుతుంటారు. ఏ చిన్న అకేషన్ వచ్చినా కాటన్లు కాటన్లు బీర్లు ఖాళీ చేసేస్తుంటారు. బయట ఎండలు మండిపోతుంటే.. లోపల ఓ చల్లని బీరేస్తే ఉంటది నా సామిరంగా అంటూ మద్యంప్రియులు మిగతావారికి కూడా నోరూరిస్తూంటారు. అయితే.. ఇప్పుడు మద్యం ప్రియులకు బ్యాడ్ న్యూస్ వినిపించింది. ఈ వేసవిలో బీర్లు వేస్తూ చిల్ అయ్యే ఛాన్స్ మందుప్రియులకు దొరకటం కష్టంగా మారనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేటలోని మద్యం డిపోకు బీర్ల సరఫరా చాలా వరకు నిలిచిపోయింది. వచ్చిన నిల్వలను డిపో పరిధిలోని మద్యం దుకాణాలు, బార్లకు రేషియో పద్ధతిన సరఫరా చేస్తుంటారు. ఇప్పటికే బీర్ల కొరత ఏర్పడగా.. కొద్ది రోజుల్లో మరింత తీవ్రం కానున్నట్లు అంచనా వేస్తున్నారు. గతంలో పలు కంపెనీలు సర్కార్ లిక్కర్ గోదాంలకు సరఫరా చేసిన బీరు నిల్వలకు ఇప్పటికీ బకాయిల చెల్లించలేదని.. అందులో ఇప్పుడు కొత్తగా సరుకు రావటట్లేదని చెప్తున్నారు. గుడిపేట లిక్కర్ డిపో పరిధిలో మొత్తం 135 మద్యం దుకాణాలు, 28 వరకు బార్లు ఉన్నాయి. సమ్మర్ సమయంలో వీటిల్లో పెద్ద ఎత్తున బీర్ల అమ్మకాలు సాగనున్నాయి. గతేడాది మార్చిలో సుమారు 2 లక్షల వరకు బీర్ల కేసులు అమ్మినట్టు లెక్కలు చెప్తున్నాయి. ఈ ఏడాది మార్చిలో 1.80 లక్షల వరకు బీరు కేసులు మాత్రమే అమ్మకాలు జరిగాయి. గత ఏడాది బీరు కేసులు మద్యం దుకాణాల డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా జరిగి డిపోలో లక్షల కేసుల నిల్వలు ఉండేవి. ఇప్పుడు బీరు కేసులు వచ్చినవి వచ్చినట్లు విక్రయిస్తుండగా.. డిపోలో నిల్వలు ఉండడం లేదు. ఈ లెక్కన డిమాండ్‌కు తగిన విధంగా సరఫరా లేదని తెలుస్తోంది.

తడపాకల్ లో బాల కవి సమ్మేళనం

-నిజామాబాద్ జిల్లా బాల సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

-ఉగాది గొప్పతనాన్ని కవితల ద్వారా తెలిపిన 25మంది విద్యార్థులు

ఏర్గట్ల:(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 08

క్రోధి నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని, ఇందూరు జిల్లా బాల సాహిత్య వేదిక ఆధ్వర్యంలో తడపాకల్ ఉన్నత పాఠశాలలో బాల కవి

సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు 25 మంది విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొని, ఉగాది గొప్పతనాన్ని తెలిపే కవితలను చక్కగా వినిపించారు. తెలుగువారి గొప్ప పండుగలలో ఉగాది గొప్ప ప్రత్యేకతను సంతరించుకుందని, షడ్రుచులతో కూడిన పచ్చడిని సేవించడం వల్ల కలిగే లాభాలను తమ తమ కవితలలో విద్యార్థులు చక్కగా వినిపించారు. ఈ సందర్భంగా తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ మాట్లాడుతూ, ఇలాంటి బాల కవి సమ్మేళనాలు ఏర్పాటు చేయడం ద్వారా పిల్లలు పండగ గొప్పతనం మరియు సాహిత్య అభిలాష కలుగుతుందని, వారు మంచి విలువలతో కూడిన జీవితాన్ని గడపడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. చక్కగా కవితలు చదివిన విద్యార్థులకు చక్కని కథల పుస్తకాలను అందజేశారు, తర్వాత ఉగాది పచ్చడి వితరణ కూడా చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్, రాములు, గంగాధర్, నాగప్ప, రవి, కృష్ణ ప్రసాద్, నరేందర్, సుజాత, స్వప్న పాల్గొన్నారు.

మెదక్ పార్లమెంటులో గులాబీ జెండా ఎగరడం ఖాయం

బిజేపి, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు

దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు రహిమొద్దిన్

దుబ్బాక / దౌల్తాబాద్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 08.

దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సయ్యద్ రహీముద్దీన్ ను పార్టీ నాయకులు కార్యకర్తలు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్ష పదవి ఇచ్చినా జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి సహకరించిన పార్టీ కార్యకర్తలు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ

చేస్తున్న వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. మండలంలోని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తా, ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని కార్యకర్తలు అధైర్య పడకుండా మెదక్ ఎంపీ సీటు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి. రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కార్యకర్తలు నిరుత్సాహ పడకుండా పార్టీ కోసం పనిచేయాలి కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను కడుపులో పెట్టుకుని చూసుకుంటానాని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉమ్మడి నరసింహారెడ్డి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు నర్రా రాజేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు స్టీవన్ రెడ్డి, దార సత్యనారాయణ, నల్ల ఆంజనేయులు, రాజిరెడ్డి, సల్ల స్వామి, యూత్ నాయకులు సయ్యద్ ఖాళీలోద్దిన్, పవన్, శేఖర్, మల్లేష్, మణికంఠ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చెట్టును ఢీ కొన్న పాఠశాల బస్సు

-ఫిట్నెస్ లేకుండా నడిపిస్తున్న పాఠశాల వాహనాలు

-కారేపల్లిలో ఘటన

భీంగల్:(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 08

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం కారేపల్లి గ్రామం వద్ద భీంగల్ మండల కేంద్రానికి చెందిన కృష్ణవేణి స్కూల్ బస్సు చెట్టును ఢీ కొట్టింది. ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. స్థానిక గ్రామస్తులు స్పందించి స్కూల్ పిల్లలు ఆసుపత్రికి తరలించారు. ఘటన జరిగిన సమయంలో స్కూల్ బస్సులో సుమారు 90 మంది పిల్లలు ప్రయాణం చేస్తున్నట్లు స్థానికులు చెప్పారు. స్కూల్ బస్సు పరిమితి సుమారు నలభై మంది పరిమితి ఉండగా, పరిమితికి మించి స్కూల్ పిల్లలను తీసుకెళ్తుండగా ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. దీనికి తోడు స్కూల్ బస్సు ఫిట్నెస్ పై గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో చాలా స్కూళ్లలో బస్సులకు ఫిట్నెస్ లేకపోవడం వల్లే ఇలాంటి ఘటన జరుగుతున్నాయని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతున్నారు.



పవన్ కు ఎందుకీ ఆటంకాలు

విజయవాడ : పవన్ కళ్యాణ్ కు కాలం కలిసి రావడం లేదు. పార్టీ పెట్టి సుదీర్ఘ కాలం అవుతున్నా..అనుకున్న స్థాయిలో రాజకీయాల్లో రాణించడం లేదు. అందుకే ఈ ఎన్నికల్లో కూటమి కట్టి గట్టిగానే ప్రయత్నాలు మొదలుపెట్టారు. పొత్తులో భాగంగా తనకు లభించిన 21 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించారు. ప్రచార పర్వంలో అడుగుపెట్టారు. తాను పోటీ చేయబోతున్న పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచే శ్రీకారం చుట్టారు. కానీ అనారోగ్య సమస్యలతో ప్రచారానికి ఇబ్బంది కలుగుతోంది. పిఠాపురంలో ప్రచారం ప్రారంభించిన రోజే జ్వరం బారిన పడ్డారు. ఒకరోజు విశ్రాంతి తీసుకుని మళ్లీ ప్రచారం ప్రారంభించారు. కానీ జ్వరం వదలక పోవడంతో మరో రెండు రోజులపాటు ప్రచారానికి బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది. వరుసగా కలుగుతున్న ఇబ్బందులతో జనసైనికులు ఆందోళన చెందుతున్నారు. భాగస్వామ్య పార్టీలు సైతం నిరాశ పడుతున్నాయి. టిడిపి, జనసేన,బిజెపి కూటమి కట్టిన సంగతి తెలిసిందే. తమ తరపున పవన్ ప్రచారం చేయాలని ఆ మూడు పార్టీల అభ్యర్థులు కోరుకుంటున్నారు. పవన్ తమ తరపున ప్రచారం చేస్తే హైప్ వస్తుందని.. గెలుపు సునాయాసం అవుతుందని వారు భావిస్తున్నారు. మరోవైపు 21 అసెంబ్లీ స్థానాల్లో బరిలో దిగిన జనసేన అభ్యర్థుల సైతం పవన్ పై నమ్మకం పెట్టుకున్నారు. పవన్ ను చూసి ప్రజలు తమకు ఓటేస్తారని భావిస్తున్నారు. పవన్ ఒకసారి తమ నియోజకవర్గానికి వచ్చి ప్రచారం చేస్తే చాలు అన్న రీతిలో ఉన్నారు. కానీ ఆదిలోనే పవన్ ప్రచారానికి అనారోగ్య సమస్యలు వెంటాడడం వారిలో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. ఇప్పటికే పవన్ అంటే వాయిదాల వీరుడు అంటూ వైసీపీ ఆరోపిస్తోంది. ఆయన చెప్పింది చేయడు అన్నంత రీతిలో ప్రచారం చేస్తోంది. దానికి తగ్గట్టుగానే పరిస్థితి ఉండడంతో మూడు పార్టీల శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన ఉంది.ఇంకా ఎన్నికల ప్రచారానికి కేవలం 40 రోజులే మిగిలి ఉంది. మే 13న పోలింగ్ జరగనుంది. మే 11 వరకు అభ్యర్థులు ప్రచారం చేసుకోవచ్చు. ఒకవైపు జగన్ బస్సు యాత్రతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. మరోవైపు చంద్రబాబు ప్రజాగళం పేరుతో రోజుకు మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. కానీ పవన్ విషయంలో అలా జరగడం లేదు. దీనిపై జనసైనికులు కూడా బాధపడుతున్నారు. ఆలస్యంగా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు పవన్. తొలిరోజే జ్వరం బారిన పడ్డారు. దీంతో పవన్ ఇంత సుకుమారమా అని వైసిపి సోషల్ మీడియా ట్రోల్ చేస్తుంది. ప్రజాక్షేత్రంలో తిరగాలంటే స్టామినా కావాలంటూ ఎద్దేవా చేస్తోంది. ఇది జనసేనకు ఇబ్బందికర అంశంగా మారింది. పవన్ కార్యక్రమాలేవి అనుకున్న రోజుకు ప్రారంభం కావు. ఎన్నికల ప్రచారం విషయంలో కూడా ఇలానే జరిగింది. తొలుత ఒక షెడ్యూల్ విడుదల చేశారు. దానిని మార్పు చేసి మరోసారి ప్రకటించారు.మిగతా పార్టీల అధినేతలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు సైతం తన వయసును లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నారు. ఏడుపదుల వయసులో కూడా రోజుకు మూడు అసెంబ్లీ స్థానాల్లో రోడ్ షోలు, ప్రచార సభలు నిర్వహిస్తున్నారు. అటు జగన్ సైతం రోజుకో పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో బస్సు యాత్ర కొనసాగిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కూటమిలో చరిష్మ గల నేతగా పవన్ ఎంతో క్రియాశీలకంగా వ్యవహరించాలి. ఒకవైపు కార్యక్రమాలను వాయిదా వేస్తున్నారు. మరోవైపు అనారోగ్యానికి గురవుతున్నారు. ఇలా అయితే కష్టమేనని సగటు జనసైనికుడే అభిప్రాయపడుతున్నాడు. అటు మిగతా భాగస్వామ్య పార్టీల్లో సైతం పవన్ వ్యవహార శైలి పై ఒక రకమైన అసంతృప్తి ఉంది. ఉన్నది తక్కువకాలం కావడంతో పవన్ యాక్టివ్ కావాల్సిన అవసరం ఉంది. మరి పవన్ దూకుడు పెంచుతారో? లేదో? చూడాలి.

చంద్రబాబుకు జగన్ అస్త్రాలు

విజయవాడ : చంద్రబాబు రాజకీయ చాణుక్యుడు. నాలుగున్నర దశాబ్దాల్లో రాజకీయంగా రాటుదేలిన వ్యక్తి. ఎక్కడ ఏం మాట్లాడాలో కూడా ఆయనకు తెలుసు. ప్రత్యర్థి ఎంతటి వాడైనా అంచనా వేయగలరు. అందుకు అనుగుణం గా మాట్లాడగలరు. పరిస్థితిని తన చెప్పు చేతల్లోకి తీసుకురాగలరు. గత ఎన్నికలకు ముందు ప్రధాని మోదీని విభేదించి దేశవ్యాప్తంగా పర్యటించారు. భార్యనే చూడని వాడు భారతదేశాన్ని ఏం చూస్తాడంటూ ఎద్దేవా చేశారు. ఇప్పుడు అదే చంద్రబాబు ప్రధాని మోదీని భారతదేశానికి మార్గదర్శిగా అభివర్ణిస్తున్నారు. అంటే ఆయన వైఖరి ఎలా ఉంటుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.గత ఎన్నికల్లో చంద్రబాబుపై జగన్ పై చేయి సాధించారు. అందుకు ఎన్నో రకాల శక్తులు పనిచేశాయి. శత్రువుకు శత్రువు మిత్రుడు అన్నట్టు.. చంద్రబాబుపై ఉన్న కోపంతో జగన్ కు బిజెపి నుంచి అంతులేని సహాయం లభించింది. చంద్రబాబుకు చిరకాల ప్రత్యర్థి అయిన కేసీఆర్ నుంచి కూడా సపోర్ట్ లభించింది. చంద్రబాబుకు అంతర్గతంగా ఉన్న శత్రువులు సైతం జగన్ తో చేతులు కలిపారు. అందరూ కలిసి కొట్టడంతో చంద్రబాబు ఒంటరి అయ్యారు. ఓటమి పాలయ్యారు. కానీ ఆ ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకున్నారు. తనపై చేసిన ప్రయోగాన్ని ఇప్పుడు జగన్ పై తిప్పి కొడుతున్నారు.

తాజాగా జగన్ చేస్తున్న వ్యాఖ్యలను సైతం తనకు అనుకూలంగా మార్చుకుంటు న్నారు. రాష్ట్రవ్యా ప్తంగా జగన్ బస్సు యాత్ర చేపడుతున్న సంగతి తెలిసిందే. ప్రధానంగా ఆయన చంద్రబాబుని టార్గెట్ చేసుకుంటున్నారు. ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో పశుపతి అని కామెంట్స్ చేశారు.పసుపు పార్టీ అధినేత కావడంతో ఆ తరహా ఆరోపణలు చేసి ఉంటారని తెలుసు.కానీ అదే పశుపతి వ్యాఖ్యలను చంద్రబాబు తనదైన శైలిలో తిప్పుకొ ట్టారు.పశుపతి అంటే శివుడని.. ఈ లోకాన్ని కాపాడేందుకు అవతరించాడని.. జగన్ ఈ లోకానికి ఇబ్బంది పెడుతున్నాడని.. తనతో పాటు తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాడని.. ప్రజల నుంచి జగన్ విముక్తి కలిగించడానికి నేను పశుపతినే అంటూ వ్యాఖ్యానించారు. ఎవరో రాసిన స్క్రిప్టును చదువుతున్న జగన్ ప్రత్యర్థులకు ఏరి కోరి అస్త్రాలు అందిస్తుండడం.. అభిమానులకు మింగుడు పడడం లేదు. ఈ తరహా వ్యాఖ్యలు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని వారు సూచిస్తున్నారు

అనపర్తి సీటు మార్పు తప్పదా

కాకినాడ : ఏపీలో ఎన్నికల వేళ ఇంకా సీట్లు పంచాయితీ తేలడంలేదు. ఇప్పటికే వైసీపీ రాష్ట్రంలోని అన్ని సీట్లు పూర్తిస్థాయిలో ఖరారు చేసిన పరిస్థితి ఉండగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి సీట్ల పంచాయితీ తేలడంలేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఒక్క ఎమ్మెల్యే స్థానంపై సందిగ్ధత వీడడంలేదు. ఉమ్మడి పొత్తులో భాగంగా బీజేపీకు కేటాయించిన అనపర్తి సీటు మార్పు అనివార్యం అన్న మాటలు వినిపిస్తున్నాయి. తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని అనపర్తి అసెంబ్లీ నియోజవర్గంలో ముందు నుంచి కూటమి తరపున నల్లమిల్లి రామకృష్ణారెడ్డికే సీటు దక్కుతుందని అంతా భావించారు. ఆయన ముందు నుంచి పూర్తి సన్నద్ధతతో ఉన్నారు కూడా. టీడీపీ తొలిజాబితాలో అనపర్తి నియోజకవర్గం నుంచి రామకృష్ణారెడ్డి పోటీ చేస్తారని కూడా ప్రకటించారు. అయితే ఆ తరువాత ఏర్పడిన బీజేపీతో పొత్తులో భాగంగా ఆ పార్టీకి సీట్లు కేటాయింపులో మార్పులు తలెత్తాయి. అనపర్తి నియోజకవర్గంలో అనూహ్యంగా బీజేపీకు కేటాయించారు. బీజేపీ నుంచి మాజీ సైనికుడు ఎం.శివకృష్ణంరాజుకు అవకాశం కల్పించింది. దీంతో అనపర్తి నియోజకవర్గం ఒక్కసారిగా భగ్గుమంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, జనసైనికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆందోళనబాట పట్టారు. నెగ్గే సీటును ఎందుకు పాడు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసనలు రోజుల తరబడి జరగడంతో కూటమి మనసు మార్చుకునే పనిలో పడిందట. నల్లమల్లి రామకృష్ణారెడ్డి అభ్యర్థిత్వాన్ని పునపరిశీలన చేసి అనపర్తి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలో దింపేందుకు మొగ్గు చూపుతోందని తెలుస్తోంది. ఇప్పటికే రామకృష్ణారెడ్డి అవసరమైతే ఇండిపెండెంట్‌గా రంగంలో దిగేందుకు నియోజకవర్గం అంతా పాదయాత్ర చేపట్టగా ప్రజల నుంచి మంచి స్పందన వస్తుండడంతో అధిష్టానం మనసు మార్చుకుందని తెలుస్తోంది.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మరేచోట బీజేపీ పెద్దగా ఆసక్తి కనపరచకపోగా జిల్లా బీజేపీ నాయకులు అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని పి.గన్నవరం(ఎస్సీ) నియోజకవర్గంపైనే దృష్టిసారించాయి. గతంలో ఈ నియోజకవర్గం నుంచి ఓసారి బీజేపీ గెలుపొందింది. పార్టీ సీనియర్ నాయకుడు అయ్యాజీవేమా ఇక్కడి నుంచి బీజేపీ నుంచి పోటీచేసి గెలుపొందారు. ఇదే సాంప్రదాయాన్ని కొనసాగించాలని కూటమి పెద్దలకు బీజేపీ నాయకులు ప్రతిపాదించారు. అయితే ఇప్పటికే ఈ నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ గడ్డి సత్యనారాయణ అనే అభ్యర్థిని ప్రకటించింది. ఆయన ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఈ సమయంలో ఆయన్ని కదపడం సరైంది కాదన్న వాదనలు వినిపిస్తున్నాయి.పి.గన్నవరం సీటు విషయంలో సందిగ్ధత నెలకొనగా అమలాపురం కూడా పరిశీలిస్తోందని మరో వాదన వినిస్తుంది. ఇక్కడ టీడీపీ నుంచి కూటమి అభ్యర్థిగా అయితాబత్తుల ఆనందరావును పోటీలో పెట్టింది. బీజేపీకు కేటాయించిన సీట్లకు సంబందించి అనపర్తి గనుక మార్చితే ఆ ప్రభావం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పి.గన్నవరం, అమలాపురం నియోజకవర్గాలపై పడే పరిస్థితి ఉందని చర్చ జరుగుతోంది. మొత్తం మీద అనపర్తి అభ్యర్థిని మారిస్తే ఆ ప్రభావం పి.గన్నవరం, అమలాపురం నియోజకవర్గాలపై పడుతుందని, అది వైసీపీకు కలిసొచ్చే అంశమని పలువురు చెప్పుకుంటున్నారు.

కొడుకా... కూతురా... విజయమ్మ ఎటూ వైపు?

కడప : వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చే ఎన్నికల ప్రచారం ప్రారంభించే ముందు ఇడుపుల పాయలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆ కార్యక్రమానికి జగన్ తల్లి విజయలక్ష్మి వచ్చారు. కుమారుడ్ని ఆశీర్వదించారు. ఈ పరిణామం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. తల్లి విజయలక్ష్మి మద్దతు జగన్‌కు ఉన్నట్లేనా అని చర్చించుకున్నారు. అయితే కొద్ది రోజుల తర్వాత వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనకు ఇడుపుల పాయకు వచ్చారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆమెతో పాటు ప్రత్యేక విమానంలో విజయలక్ష్మి వచ్చారు. కుమార్తె షర్మిలను కూడా ఆశీర్వదించారు. అంటే.. అటు కుమారుడికి.. ఇటు కుమార్తెకు కూడా ఆమె మద్దతుగా ఉంటున్నారు. అయితే ఇప్పుడు ఒకరిపై ఒకరు రాజకీయం చేసుకుంటున్నారు. జగన్ విమర్శలు చేస్తున్నారు. షర్మిల జగన్ పై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. ఇలాంటి సమయంలో ఇద్దరి వైపు ఉండటం సాధ్యం కాదు. మరి విజయలక్ష్మి మద్దతు ఎవరికి ఉంటుంది ? వైఎస్ విజయమ్మ సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కుమారుడి వైపు ఉండాలా?కుమార్తె వైపు ఉండాలన్నది తేల్చుకోలేకపోతున్నారు. ఆ ఇద్దరూ తనకు రెండు కళ్ళు అని గతంలోనే ఆమె చెప్పుకొచ్చారు. అందుకే ఇద్దరినీ ఆశీర్వదిస్తున్నారు. ఆప్యాయతను పంచుతున్నారు. కానీ ఏ తల్లికి అలాంటి పరిస్థితి రాకూడదు. రాజశేఖర్ రెడ్డి బతికున్నంత వరకు ఆమె సాధారణ గృహిణి. ఏనాడైతే ఆయన చనిపోయారో.. అప్పటినుంచి పిల్లల రాజకీయ ఉన్నతి కోసం బయటకు రావాల్సి వచ్చింది. ఇప్పుడు ఆ ఇద్దరు పిల్లలు ప్రత్యర్థులుగా మారడంతో ఎవరి వైపు ఉండాలో తెలియక సతమతమవుతున్నారు.అన్న జగన్ ను విభేదించి తెలంగాణలో షర్మిల పార్టీ పెట్టారు. ఆ సమయంలో వైసీపీ గౌరవ అధ్యక్షురాలుగా వైఎస్ విజయమ్మ ఉన్నారు. ఏపీలో తన కుమారుడు అధికారంలోకి రావడం, తెలంగాణలో షర్మిల అదృష్టాన్ని పరీక్షించుకోవడం దైవసంకల్పంగా భావించారు. అప్పుడున్న పరిస్థితుల్లో షర్మిలకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నారు. వైసిపి గౌరవ అధ్యక్షురాలు పదవికి రాజీనామా చేశారు. అయితే ఇప్పుడు అదే షర్మిల ఏపీ రాజకీయాల్లోకి అడుగుపెట్టడం.. సోదరుడిని ప్రత్యర్థి గా భావించి టార్గెట్ చేయడం.. అటు వైసీపీ సైతం షర్మిలకు వ్యతిరేకంగా విమర్శలు చేస్తుండడం..అవి పతాక స్థాయికి చేరడంతో విజయమ్మ ఎటువైపు నిలుస్తారు అన్నది ప్రశ్నార్థకంగా మారింది.ఇటీవల జగన్ రాష్ట్రవ్యాప్త బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. ఇడుపాలపాయలోని తన తండ్రి సమాధి వద్ద నివాళులు అర్పించారు వైఎస్ విజయమ్మ స్వయంగా హాజరై జగన్ ను ఆశీర్వదించారు. ఆత్మీయతను పంచి వెన్ను తట్టి ప్రోత్సహించారు. అయితే అక్కడికి కొద్ది రోజులకే షర్మిల కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాతో ఇడుపాల పాయకు వెళ్లారు. ఆమె వెంట ప్రత్యేక విమానంలో విజయమ్మ కూడా వచ్చారు.అక్కడే షర్మిల తాను ఎందుకు కడప నుంచి పోటీ చేస్తోంది.. వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడైన అవినాష్ రెడ్డికి మరోసారి జగన్ టికెట్ ఇచ్చారని తప్పు పట్టారు. జగన్ హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని విజయమ్మ సమక్షంలోనే ఆరోపించారు. తనకు ఎంపీ సీటు ఇవ్వాలని కోరినందునే వివేకానంద రెడ్డిని హత్య చేశారని కూడా చెప్పుకొచ్చారు. అయితే విజయమ్మ సమక్షంలోనే షర్మిల ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం.అయితే పిల్లలిద్దరి విషయంలో విజయమ్మ ఓ రకమైన ఇబ్బంది పడుతున్నారు. అయితే ఆమె షర్మిల వెంట ఉన్నారని సన్నిహితులు చెబుతున్నారు. కానీ జగన్ వివేకానంద రెడ్డి హత్య నిందితులను వెనుకేసుకు రావడం విజయమ్మకు సైతం ఇష్టం లేదని.. కానీ కుమారుడిని వదులుకునేందుకు ఆమె మనసు అంగీకరించడం లేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. రాజశేఖర్ రెడ్డి బతికున్నంత వరకు రాజకీయాల జోలికి వెళ్లే అవకాశం ఆమెకు కలగలేదు. కానీ పిల్లలిద్దరికీ పొలిటికల్ లైఫ్ ఇవ్వాలన్న ఆలోచనతో ఆమె బయటకు వచ్చారు. వరికీ మద్దతు ఇవ్వకుండా విజయమ్మ తటస్థంగా ఉంటారని వైసీపీ వర్గాలు నమ్ముతున్నాయి. కానీ ప్రస్తుతం విజయమ్మ షర్మిల వద్దే ఉంటున్నారు. రెండు, మూడు సార్లు షర్మిలతో కనిపిస్తే.. కుమార్తెకే ఆమె మద్దతు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇది సీఎం జగన్‌కు ఇబ్బందే. అందుకే మధ్యేమార్గంగా.. ఇడుపుల పాయలో ప్రార్థనలు చేసే సందర్భాల్లో జగన్ వెంట ఉండేలా ఒప్పించినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితి ప్రకారం చూస్తే.. విజయమ్మ గతంలోలా ఎన్నికల ప్రచారంలో పాల్గొనే పరిస్థితి లేదని భావిస్తున్నారు. తన బిడ్డను మరోసారి గెలిపించాలని ఆమెనోరారా కోరలేరు. ఎందుకంటే ఇద్దరు బిడ్డలు అధికారం కోసం పోరాడుతున్నారు. ఏ బిడ్డ కోసం అన్నది ఆమె తేల్చుకోలేక పోతున్నారు. ఈ పరిస్థితి వైఎస్ విజయమ్మను ఒత్తిడికిగురి చేసేదే.ఇప్పుడు పిల్లలు ఇద్దరు ప్రత్యర్థులుగా మారడంతో.. ఎవరి వైపు ఉండాలో తెలియక.. బ్యాలెన్స్ గా ముందుకు సాగుతున్నారు. అయితే ఈ పరిణామ క్రమంలో రాజశేఖర్ రెడ్డి కుటుంబ చరిత్ర మసకబారుతుండడంతో అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గాజువాకలో నువ్వా, నేనా?

విశాఖపట్టణం : సాగర నగరం విశాఖలో కీలక నియోజకవర్గం గాజువాక... వైజాగ్‌కే వన్నె తెచ్చిన ఉక్కు పరిశ్రమ ఉన్న ప్రాంతం దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఓటర్లుగా ఉన్న నియోజకవర్గం.. ఓ విధంగా చెప్పాలంటే గాజువాక ఓ మినీ భారత్..ఈ హాట్ సీట్ లోనే గత ఎన్నికల్లో జనసేనాని పవన్‌కు ఝలక్ ఇచ్చారు స్థానిక ఓటర్లు? చంటిగాడు లోకల్ అన్నట్లు స్థానిక నేతలకే పెద్దపీట వేసే గాజువాకలో ఈసారి రాష్ట్ర మంత్రి అమర్‌నాథ్ వైసీపీ అభ్యర్థిగా, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ ఇద్దరూ లోకలే? మరి ఈ ఇద్దరిలో విజేత ఎవరు? గాజువాకపై ఎగిరే జెండా ఏది?ఉక్కు నగరం విశాఖలో గట్టి నియోజకవర్గం గాజువాక? స్టీల్ ప్లాంట్‌తో పాటు, ఆటోనగర్ ఇండస్ట్రియల్ కారిడార్‌తో గాజువాక పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందింది. అంతేకాదు జాతీయ రహదారి పొడవునా విస్తరించిన ఈ నియోజకవర్గం ఆర్థికంగా రాష్ట్రానికి గుండె లాంటి ప్రాంతం.. స్టీల్ ప్లాంట్ ఉద్యోగులతోపాటు, ఆటోనగర్ పరిశ్రమల్లో పని చేసే కార్మికులు ఓట్లు ఎక్కువగా ఉండే గాజువాక నియోజకవర్గంలో ఈసారి ఇద్దరు మాస్ లీడర్లు నువ్వానేనా అన్నట్లు తలపడుతున్నారు.2009లో ఏర్పడిన గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ పరిధిలోని 19 వార్డులలో విస్తరించింది. ఇప్పటివరకు మూడు సార్లు ఎన్నికలు జరిగాయి. ఒక్కో ఎన్నికలో ఒక్కో పార్టీ అభ్యర్థి గెలిచారు. వరుసగా ఒకే పార్టీ అభ్యర్థి గెలవడం గాని, లేదా ఒకేపార్టీ రెండు ఎన్నికల్లో గెలవడం గాని ఇప్పటివరకు జరగలేదు. మె?త్తం మూడు లక్షల ఓటర్లు ఉన్నారు. స్టీల్ ప్లాంట్, హెచ్‌పీసీఎల్, గంగవరం పోర్టు, కోరమండల్, బిహెచ్‌సీఎల్ వంటి ప్రధాన సంస్థలు గాజువాకలోనే ఉన్నాయి.ఇక్కడ యాదవ, కాపు సామాజిక వర్గాల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అందుకే ఈ రెండు వర్గాలకే ప్రధాన పార్టీలు టికెట్స్ ఇస్తుంటాయి. రెడ్డిక, గవర, వెలమ ఇతర బీసీ సామాజికవర్గాలకు దాదాపు 20 వేల చొప్పున ఓటింగ్ ఉంది. ఈ లెక్కల ఆధారంగానే గత 3 దఫాలుగా ఇక్కడ అభ్యర్థులకు ప్రాధాన్యం లభించింది. పీఆర్పీ నుంచి కాపు సామాజికవర్గానికి చెందిన చింతలపూడి వెంకటరామయ్య గెలిస్తే.. 2014లో యాదవ నేత పల్లా శ్రీనివాస్ ఎమ్మెల్యే అయ్యారు. 2019లో త్రిముఖ పోటీలో వైసీపీ, జనసేన హోరాహోరీగా తలపడ్డాయి. జనసేనాని పవన్ పోటీ చేయగా, టీడీపీ భారీగా ఓట్లు చీల్చింది. దీంతో పవన్ సుమారు 16 వేల ఓట్ల తేడాతో ఎమ్మెల్యే నాగిరెడ్డి చేతిలో ఓడిపోయారు.ప్రస్తుతం గాజువాకలో హోరాహోరీగా ఫైట్ జరుగుతోంది. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తొలిసారిగా గాజువాక నుంచి పోటీ చేస్తున్నారు. గతంలో ఈ ప్రాంతం నుంచే కార్పొరేటర్‌గా పనిచేసిన అమర్‌నాథ్, 2019 ఎన్నికల్లో అనకాపల్లి ఎమ్మెల్యేగా బరిలో దిగారు. ఈసారి మాత్రం ఆయనను గాజువాక నుంచే బరిలోకి దింపింది వైసీపీ.. గతంలో వీరి తల్లిదండ్రులు, ఇప్పుడు తనయులు తలపడుతుండటం ఆసక్తికరంగా మారింది. ఇద్దరు నేతలకూ రాజకీయ వారసత్వం ఉంది. వాస్తవానికి ఇక్కడ గెలుపు అంత ఈజీ కాదు. ఎందుకంటే అధికార పార్టీలో ఇప్పటికే ఆశావహులు ఎక్కువగా ఉన్నారు. గతంలో ఓ ఇన్‌చార్జిని నియమించిన వైసీపీ.. కొద్దిరోజుల క్రితమే మంత్రి అమర్‌నాథ్ అభ్యర్థిత్వాన్ని ఖాయం చేసింది. టీడీపీ, బీజేపీ, జనసేన తరపున ఒకరిద్దరి పేర్లు వినిపించినా, చివరికి మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేరే ఖరారైంది.పల్లా శ్రీనివాసరావు 2009లో ప్రజారాజ్యం పార్టీ నుంచి విశాఖ ఎంపీగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అనంతరం టీడీపీలో చేరి 2014లో గాజువాక ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో ఓటమి మూటగట్టుకున్నారు. ప్రస్తుతం విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. ఇక గుడివాడ అమర్‌నాథ్‌ది పూర్తి రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబమే. ఆయన తాత గుడివాడ అప్పన్న 1978లో పెందుర్తి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ప్రస్తుతం గాజువాక నియోజకవర్గం అప్పట్లో పెందుర్తి పరిధిలో ఉండేది. అమర్ తండ్రి గుడివాడ గురునాథరావు కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.గుడివాడ గురునాథరావు, పల్లా శ్రీనివాసరావు తండ్రి పల్లా సింహాచలం గతంలో ఒకరిపై ఒకరు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో సింహాచలంపై గురునాథరావు 19 వేల 903 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇదిలా ఉంటే ఇప్పుడు పోటీలో ఉన్న ఇద్దరికీ బలమైన రాజకీయ, సామాజిక నేపథ్యం ఉండటంతో పాటు ఇద్దరూ స్థానికులే కావడం మరో విశేషం. ఈ పరిస్థితుల్లో ఈ ఇద్దరు వారుసుల్లో ఎవరు గెలుస్తారన్నది ఉత్కంఠ రేపుతోంది.గాజువాకలో పోరు ఎలా ఉన్న అభ్యర్థుల విషయంలో ట్విస్టుల మీద ట్విస్టులు ఇరు పార్టీలు ఇచ్చుకుంటూ వచ్చాయి. వైసీపీ సిట్టింగ్ ఎమ్మేల్యే తిప్పల నాగిరెడ్డి 2009, 2014 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. 2019లో పవన్ కళ్యాణ్ పై పోటీ చేసిన తిప్పల నాగిరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఆ ఎన్నికల్లో పవన్‌ను ఓడించి రాష్ట్రంలో సంచలనం సృష్టించారు నాగిరెడ్డి. కానీ, ఈ దఫా సీటు దక్కించుకోలేకపోయారు.ఇక తన తండ్రి గురునాథరావు మరణానంతరం రాజకీయాల్లోకి వచ్చిన అమర్‌నాథ్ టీడీపీ నుంచి తొలుత కార్పొరేటర్‌గా విజయం సాధించారు. ఆ తరువాత వైసీపీలో చేరి 2014లో అనకాపల్లి ఎంపీగా పోటీ చేసి ఓడిపొయారు. 2019లో అనకాపల్లి నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో రాష్ట్ర క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. ఇప్పుడు అనుహ్యంగా గాజువాక టికెట్ దక్కించుకున్నారు. తన తాత తండ్రి మాదిరిగానే తనను ఆదరించాలంటూ ప్రచారంలో దుసుకుపోతున్నారు. అమర్ గాజువాక నియొజకవర్గంలో ఉన్న వివిధ సామాజిక వర్గాల నాయకులతో సమావేశాలు, చర్చలు ప్రచారాలతో బిజీబిజీ అయిపోయారు. అందరినీ కలుపుకునిపోయి మరోసారి గాజువాకలో వైసీపీ జెండా ఎగుర వేస్తామని అమర్ అంటున్నారు.ఇక టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పల్లా శ్రీనివాస్ గాజువాక నుంచి మూడోసారి పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఓటమి తరువాత జిల్లా పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడమే కాకుండా, నియోజకవర్గంపైనా స్పష్టమైన ముద్ర వేశారు. సౌమ్యుడిగా, వివాదరహితుడిగా పేరు తెచ్చుకున్నా పల్లా శ్రీనివాసరావు.. ఒకానొకదశలో వైసీపీలో చేరతారని ప్రచారం జరిగింది. కానీ, అదంతా దుష్ప్రచారమే అని చెప్పుకొచ్చిన పల్లా? పార్టీ విధేయతతో టికెట్ దక్కించుకున్నారు. మాస్ లీడర్ ఇమేజ్ సొంతం చేసుకున్న పల్లా.. ఈసారి గెలుపుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ప్రచారంలో జోరు చూపుతున్న పల్లా వైసీపీ అభ్యర్థి మంత్రి గుడివాడకు గట్టి పోటీ ఇస్తున్నారు.

రసవత్తరంగా రాజకీయాలు...మామ, అల్లుళ్ల పోటీ

విశాఖపట్టణం : ఆమదాలవలస నియోజకవర్గంలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఈ నియోజకవర్గంలో మామా అల్లుళ్ళ మధ్య పోటీ నెలకొనగా స్వతంత్ర అభ్యర్థి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రజలలోకి వెళ్తున్నారు. మరికొంత మంది స్వతంత్ర అభ్యర్థులుగా ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున తమ్మినేని సీతారాం మరోసారి ఆమదాలవలస నుంచి బరిలోకి దిగుతున్నారు. 10వ సారి ఆయన అసెంబ్లీ ఎన్నికలలో పోటీ పడుతున్నారు. ఆయన స్పీడ్ కి అడ్డుకట్టు వేసేందుకు టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కూన రవికుమార్ ప్రయత్నాలు సాగిస్తున్నారు.అటు తమ్మినేని సీతారాం ఇటు కూన రవికుమార్ లు పోటాపోటీగా ప్రచారం కొనసాగిస్తున్నా రు. వైకాపాలో ఉంటూ ఆ పార్టీలో జరిగిన అవమానాలతో రాజీనా మా చేసిన సువ్వారి గాంధీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధమై ప్రచా రం చేసుకుంటున్నారు. దీంతో ముగ్గురు నాయకులు కూడా నియో జకవర్గంలో విస్తృతంగా పర్యటనలు చేస్తూ ప్రచారాలను నిర్వహి స్తున్నారు. వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ్మినేని సీతారాం ఆమదాలవలస సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈ ఎన్నికలలో ఆయన తనయుడు తమ్మినేని చిరంజీవి నాగ్ ను బరిలోకి దిం

Symphony®
Thinking of Tomorrow

ఇండియాలో నెంబర్ 1 కూలర్ సింఫనీ !*

Storm C 100XL
MRP (1N) : ~~₹16,499/-~~
Offer Price (1N) : ₹14,491/-

Winter 80 XLi
MRP (1N) : ~~₹17,499/-~~
Offer Price (1N) : ₹13,991/-

Sumo 115XL
MRP (1N) : ~~₹18,999/-~~
Offer Price (1N) : ₹15,991/-

80+ సంవత్సరాల చల్లదనపు అనుభవం

60+దేశాల్లో సేవలు అందించబడ్డాయి

25 మిలియన్ల+ సంతోషపడిన కస్టమర్లు

*జులై '22 – జూన్ '23 మెట్రిక్స్ రీసెర్చ్ రిపోర్ట్ ఆధారంగా **అన్ని పన్నులతో కూడిన MRP

www.symphonylimited.com

కస్టమర్ కేర్
symphonylimited.com/care | Call: 079-35235235 / 9510976161 | WhatsApp: 9510976161

ఇక్కడ షాపింగ్ చేయండి

Available at all leading outlets &.

Symphony e-Shop shop.symphonylimited.com | BAJAJ ELECTRONICS | SONOVISION | Reliance digital | croma A TATA Enterprise | vijay sales www.vijaysales.com | Pai INTERNATIONAL | IBO | amazon | Flipkart

For Trade Enquiries and More Details, Contact : 7227054733, Mahabubnagar : 9395384899, Nalgonda, Medak : 6353700667

అరికెపూడి గాంధీ నీ మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

శేర్లింగంపల్లి ప్రజా కలం న్యూస్ ప్రతినిధి: ఏప్రిల్ 8 కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో సన్మానించి,అభినదించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శ్రీ రామ్ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది. అదేవిధంగా శ్రీ రామ్ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వానులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని అన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వానులందరికి ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ, కాలనీ సమస్యల పై స్పందిస్తూ, ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు. ఒక ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. శ్రీ రామ్ నగర్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని పేర్కొన్నారు. వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శివ కుమార్ , ఉపాధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, వెంకటేశ్వర రావు, కోశాధికారి చంద్ర మౌళి, ప్రధాన కార్యదర్శి టి. వెంకట రమణ, కార్య నిర్వహణ అధ్యక్షులు మేడిశెట్టి రాము జాయింట్ సెక్రటరీ నర్సింహరెడ్డి , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా నారాయణమ్మ, వసంత. మనోజ్, గురుమూర్తి, మహేందర్ సింగ్, ధనుంజయ, పుల్లయ్య, భాస్కర్ రావు, రాజ గోపాల్, పి పుల్లయ్య, ,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడదాం:కూన

ప్రజాకలం/కుత్బుల్లాపూర్

అందరం కలిసి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడదామని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ చేరిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని గాజుల రామారంలోని తన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని సూచించారు. సమిష్టిగా నిర్ణయాలు తీసుకొని వాటి ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్ రావ్, మాజీ కౌన్సిలర్లు రంగారావ్, సాగర్ రావ్, ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెదక్ ఎంపీ గా వెంకట్రాంరెడ్డి గెలుపు ఖాయం - బట్టు అంజిరెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం:08 ఏప్రిల్ 2024 (ప్రజా కలం ప్రతినిధి)

రాబోయే ఎంపీ ఎన్నికల్లో మెదక్ ఎంపీ అభ్యర్థి గా ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి గెలుపు ఖాయమని డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండల కేంద్రంలో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి అఖండ విజయం ఖాయమని బిజెపి కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని బిజెపి మాటలకే పరిమితమైందని ఆ రెండు పార్టీలు ఓటమి ఖాయమని వెంకట్రాంరెడ్డి సిద్దిపేట కలెక్టర్ గా విధులు నిర్వహించి ఈ ప్రాంత వాసుల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న వెంకట్రాంరెడ్డి గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని, అలాగే ఎన్నికల్లో గెలుపొంది డబ్బులు సంపాదించే కోరిక తోటి వెంకటరామిరెడ్డి రావడంలేదని సేవాభావంతో రాజకీయాల్లోకి వస్తున్న వెంకట్రామిరెడ్డికి మనమంతా అండగా ఉండి వారిని గెలిపించే బాధ్యత మనపై ఎంతైనా ఉందని అన్నారు

బజరంగ్ దళ్ పట్టణ అధ్యక్షుడిగా జమాల్ పూర్ నాగరాజు

గజ్వేల్:08 ఏప్రిల్ 2024 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలో భజరంగ్ దళ్ గజ్వేల్ పట్టణ నూతన అధ్యక్షుడిగా జమాల్ పూర్ నాగరాజు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గోరక్ష ప్రముఖ్ గా జుట్టు శివ తేజ, అఖండ ప్రముఖ్ గా ఎర్రవాడ అరవింద్ ని, వి.హెచ్.పి నగర అధ్యక్షుడిగా బైరి రవి, ఉపాధ్యక్షులు శెర్ల నర్సింలు నగర కార్యదర్శి పూడారి నర్సింలు, దర్మ ప్రచారక్ వంగాల రంగచారి ని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్, విహెచ్పి ప్రముఖులు డాక్టర్ నరేష్ బాబు, కాశవైన సందీప్ కుమార్, నాయిని సందీప్, అయిల మహేందర్, డిల్లీ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య

శామీర్ పేట, ఏప్రిల్ 08 (ప్రజా కలం) : మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మజీద్ పూర్ లో నివాసముంటున్న పింటు సాహు (24) హెచ్ బి ఎల్ కంపెనీలో గత సంవత్సరం నుండి ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవిస్తున్నాడు. ఆదివారం మద్యం మత్తులో ఇంటికి వచ్చి భార్య, అత్తగారితో డబ్బులు విషయం గొడవ పడి మనస్థాపంతో ఇంటిలోకి వెళ్లి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పింటు సాహు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వాడుగా పోలీసులు తెలిపారు. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య

శామీర్ పేట, ఏప్రిల్ 08 (ప్రజా కలం) : మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మజీద్ పూర్ లో నివాసముంటున్న పింటు సాహు (24) హెచ్ బి ఎల్ కంపెనీలో గత సంవత్సరం నుండి ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవిస్తున్నాడు. ఆదివారం మద్యం మత్తులో ఇంటికి వచ్చి భార్య, అత్తగారితో డబ్బులు విషయం గొడవ పడి మనస్థాపంతో ఇంటిలోకి వెళ్లి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పింటు సాహు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వాడుగా పోలీసులు తెలిపారు. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మండలంలో మాజీ ఎమ్మెల్యే పర్యటన

వాజేడు ఏప్రిల్ 08 మండల పరిధిలోని పలు గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పోడెం వీరయ్య పర్యటించారు. ధర్మవరం గ్రామంలో కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బొల్లె డేనర్జన్ ఎన్నికైనందున ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ధర్మవరం అయ్యవారిపేట

గ్రామాలలోని కార్యకర్తలు చెరుకూరు ధర్మవరం మధ్యలో గల రోడ్డు విస్తరణ పనులు అటవీశాఖ అభ్యంతరం వలన మధ్యలో ఆగిపోయాయని దానివలన వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఈ సమస్యపై అటవీ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రోడ్డు విస్తరణ పనులు జరిగేటట్టు చూడాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పోడెం వీరయ్య మాట్లాడుతూ ఎన్నికలలో గెలిచినా ఓడిన ఎల్లప్పుడూ ప్రజల సేవలోనే ఉంటానని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లె డేనర్జన్, కాలేశ్వరపు సర్వేశ్వరరావు, పూణెం రాంబాబు, దాసరి మురారి, సల్లూరి సతీష్, మునిగొండ నరసింహారావు, గార జనార్ధన్,బొల్లె నాగేశ్వరరావు, గౌరారపు సర్వేశ్వరరావు,పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

జహీరాబాద్ నియోజకవర్గంలో ఎంపీ బీబీ పాటిల్ గత పదేళ్లలో చేసిన అభివృద్ధిపై - ఎల్లారెడ్డి అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ సాక్షిగా చర్చకు

మేం సిద్ధం - మీరు సిద్ధమా ?

- ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ నేతలకు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే సవాల్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 08 ప్రజా కలం ప్రతినిధి : జహీరాబాద్ నియోజకవర్గం లో ఎంపీ బీబీ పాటిల్ గత పదేళ్లలో చేసిన అభివృద్ధిపై ఎల్లారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం సాక్షిగా చర్చకు మేం సిద్ధం – మీరు సిద్ధమా ? అని సోమవారం బిజెపి కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ నేతలకు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే సవాల్ విసిరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా కాంగ్రెస్ పార్టీ నేతలు కొందరు ఎంపీ బీబీ పాటిల్ పై సోషల్ మీడియా వేదికగా చేస్తున్నటువంటి అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. గత పది సంవత్సరాలుగా ఆయన ఎంపీగా ఉండి చేసిన అభివృద్ధి పనులను పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో చర్చించడానికి బిజెపి నాయకులం సిద్ధంగా ఉన్నామని, ఇందుకు మీరు సిద్ధంగా ఉన్నారా ? అని నరేష్ ప్రశ్నించారు. గతంలో సురేష్ షెట్కార్ ఐదు సంవత్సరాలు ఎంపీగా ఉండి జహీరాబాద్ కు ఎటువంటి అభివృద్ధి పనులు చేశారో తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చేసినటువంటి అభివృద్ధి ఏముందో తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లు గాలి మాటలు మాట్లాడుతూ సిట్టింగ్ ఎంపీ, బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ను దూషించడం ఎంతవరకు సమంజసమో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఇప్పటికైనా వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విలువలతో కూడిన పార్టీలో పనిచేస్తున్న మేము దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేలా పనిచేస్తున్న మా నాయకుడు ప్రధాని మోదీ నాయకత్వంలో జహీరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని గెలిచి సత్తా చాటుతామన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు సాయికిరణ్ యాదవ్, రవి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు ప్రవీణ్ గౌడ్,అంజయ్య, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బిఎన్ కే ఎస్ మండల అధ్యక్షులుగా మర్లు సాయిబాబు ఏకగ్రీవ ఎన్నిక

ఎల్లారెడ్డి ఏప్రిల్ 08 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన అధ్యక్షులుగా మర్లు సాయిబాబు ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. ఎల్లారెడ్డి మండల కేంద్రంలో 12వ వార్డ్ సొసైటీ కార్యాలయ సమీపంలో గల భవన నిర్మాణ కార్మిక సంఘం భవన ప్రాంగణం వద్ద సోమవారం జరిగిన నెలవారి కార్మికుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు అధ్యక్షులు మర్లు సాయిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బి ఎన్ కే ఎస్ మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం, కార్మికులను ఐకమత్యం చేయడానికి ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో నూతన కమిటీ మండల ఉపాధ్యక్షులుగా సాయిలు, ప్రధాన కార్యదర్శిగా కాంతారావు, కార్యదర్శిగా దావీద్, కోశాధికారిగా లక్ష్మణ్, సలహాదారుడిగా శీను, రాజు లను ఎన్నుకున్నామన్నారు.

రికవరీ చేసిన మొబైల్ ఫోన్ బాధితుడికి అందజేసిన ఎస్సై మహేష్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 08 ప్రజాకలం ప్రతినిధి : ఓ బాధితుడు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను సి ఈ ఐ ఆర్ వెబ్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి సోమవారం అతడికి అందించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన రత్నవత్ శంకర్ అనే వ్యక్తి తన ఒప్పో మొబైల్ ఫోన్ ను గత సంవత్సరం డిసెంబర్ 16న ఎల్లారెడ్డి పట్టణంలో పోగొట్టుకున్నాడన్నారు. అనంతరం అతడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా విచారణ చేపట్టి అతడి మొబైల్ ఫోన్ ను ఈ నెల 4వ తేదీన రికవరీ చేశామన్నారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్ ను బాధితుడికి పోలీస్ స్టేషన్ కు పిలిపించి అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుల్ సంగమేశ్వర్ ఉన్నారు.

ది పవర్ ఆఫ్ వెంకటరామిరెడ్డి లఘు చిత్రం ఆవిష్కరణ

గజ్వేల్ నియోజకవర్గం:08 ఏప్రిల్ 2024 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం అలీరాజ్ పెట్ గ్రామానికి చెందిన యువ సినీ నటుడు అనిల్ రెడ్డి మొగిలి ముఖ్యపాత్రలో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి నిర్మాణంలో మెదక్ ఎంపీ గా బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న పారుపాటి వెంకట్రామి రెడ్డి కి సంబంధించిన లఘు చిత్రం, " ది పివిఆర్" ది పవర్ ఆఫ్ వెంకటరామిరెడ్డి, అను లఘు చిత్రం సోమవారం హైదరాబాద్ లో పివిఆర్ చేతుల మీదుగా లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సినీ నటుడు అనిల్ మొగిలి మాట్లాడుతూ, పివిఆర్ గడచిన 25 సంవత్సరాల్లో ఒక ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి చాలా గ్రౌండ్ గా ఉంటూ ఎంతో మంది జీవితాల్లో వెలుగునిచ్చారు.. అందులో కొందరికి ఇల్లు పరంగా, కొందరికి విద్యాపరంగా, కొందరి ఆడపిల్లలకు పెళ్లిల పరంగా, కొందరు వ్యక్తులకు ప్రాణదానం సైతం,ఇలా ఎన్నో రకాల సాయం చేశారు. పివిఆర్ ద్వారా సహాయం పొందిన వారిని వ్యక్తిగతంగా కలిసి మాట్లాడి వాస్తవాలను తెలుసుకొని, ఆ వాస్తవాలు నాయకుడిగా రాబోతున్న వెంకట్రామిరెడ్డి గురించి మెదక్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా, అర్థమయ్యే విధంగా, ఆ విషయాన్ని అర్థం చేసుకొని వారికి అందరూ ఓటు వేసి, భారీ మెజార్టీతో మెదక్ ఎంపీగా గెలిపించుకోవాల్సిందిగా, గెలిపించుకునే అవసరం ఉంది అనే విధంగా ఈ లఘు చిత్రం ఉంటుందని అన్నారు



యండి జహంగీర్ ని గెలిపించాలి

-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ్మ

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 08, (ప్రజా కలం)

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టమును పోరాడి సాధించిన సిపిఎంకు, చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్న మోడీ బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చట్ట పరిరక్షణ కోసం పోరాడుతున్న సిపిఎం భువనగిరి పార్లమెంటు అభ్యర్థి యుండి.జహంగీర్ గారిని ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. సోమవారం భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి యండి జహంగీరి గారిని గెలిపించాలని కోరుతూ ఇంటింట ప్రచారం నిర్వహించిన అనంతరం గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలు తెలుసుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న పరిస్థితి ఉన్నదని విమర్శించారు. మోడీ పాలనలో ప్రజల పైన పెద్ద ఎత్తున బారాలు మోపడ్డాయని నిత్యవసర వస్తువులను కొని తినే పరిస్థితిలో లేరని ఆవేదన వెలుబుచ్చారు. పోరాడి సాధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ గ్రామీణ నిరుపేదలకు, వ్యవసాయ కూలీలకు కాస్తో కూస్తో రెండు పూటల తిండి తినడానికి ఉపయోగపడుతుందని గౌరవంగా జీవించడానికి ఉపాధి హామీ పనులు తోడ్పడుతున్నాయని కానీ మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి పనులను చట్టాన్ని ఎత్తివేయాలని కోణం నుండి ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కార్మికుల పైన అనేక భారాలు మోపుతూ చట్టంలో ఉన్న సౌకర్యాలు అన్నింటినీ ఎత్తివేస్తున్న పరిస్థితి ఉన్నదని ఈ కుట్రలను కార్మికులు ఐక్యంగా ఎదుర్కోవాలని అన్నారు. చట్టము పరిరక్షించబడాలంటే సిపిఎం అభ్యర్థి యండి.జహంగీర్ గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని కార్మికులను కోరినారు. మూసీ జల కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయంగా గోదావరి నది జలాల కోసం సిపిఎం అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నదని ఉద్యమించే, ప్రశ్నించే సిపిఎం అభ్యర్థి జహంగీర్ గెలిస్తేనే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి అవుతుందని నర్సింహ తెలియజేసినారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ళ లింగారెడ్డి సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, అందేల జ్యోతి, గ్రామ శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి నాయకులు బాత్క బిక్షపతి, బందేల బాలమణి, పగిళ్ల గంగారెడ్డి కాంజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడు దారుణ హత్య

పాత కక్షలతో యువకుడిని

విలక్షణ రైతంగా కత్తులతో పొడిచిన వైనం

ప్రజాకలం/కుత్బుల్లాపూర్

ప్రగతినగర్ బతుకమ్మ కుంట వద్ద ఓ యువకుడి దారుణహత్య గురైన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఎస్సార్ నగర్ దాసరం బస్తి చెందిన తేజస్ అలియాస్ సిద్దు (26) గత సంవత్సరం స్థానికంగా జరిగిన అరుణ్ అనే యువకుడు హత్య కేసులో %ూ%3 నిందితుడుగా ఉన్నారు. ఈ కేసులో జైలుకు వెళ్లిన అతడు రెండు నెల క్రితం విడుదలయ్యాడు. ఆ తర్వాత ఎస్సార్ నగర్

నుండి ప్రగతి నగర్ బతుకమ్మ కుంటకు మకాం మార్చాడు. అక్కడ తన తల్లితో కలిసి నివాసం ఉంటున్నాడు. ఆదివారం రాత్రి తేజస్ తల్లి ఊరు వెళ్ళింది. దాంతో ఒంటరిగా ఉన్న అతడు తన స్నేహితులు మహేష్, శివప్ప, సమీర్లను ఇంటికి పిలిపించుకుని అందరు కలిసి అర్ధరాత్రి వరకు మద్యం సేవించారు. అనంతరం సోమవారం తెల్లవారుజామున అందాజ 3:30 నిమిషాలకు ప్రాంతంలో బైకుపై ఓ ముగ్గురు గుర్తు తెలియని యువకులు వచ్చి పని ఉందంటూ తేజస్ ను ప్రగతినగర్ లోని బతుకమ్మ ఘాట్ వద్దకు తీసుకెళ్లారు. హత్య చేసి నిందితులు ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టి ముందుగా వేసుకున్న పథకం ప్రకారం తేజస్ పై ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. కత్తులతో విలక్షణ రైతంగా దాడి చేసి 11 చోట్ల గాయాలతో కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న అతని తలపై బండరాయితో మోది హత మార్చారు. అంతటితో ఆగకుండా హత్య తర్వాత ఆ దృశ్యాలను సెల్ఫీ వీడియో తీసి ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. అరుణ్ మర్డర్ కు ప్రతికారం తీర్చుకున్నామంటూ ఆ పోస్టులో పేర్కొనడం గమనార్హం. ఉదయం స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్పల్లి ఏసీపీ కే శ్రీనివాసరావు బాచుపల్లి సిఐ జే.ఉపేందర్ యాదవ్ కరనస్థలని ఘటన స్థలాన్ని పరిశీలించారు అనంతరం జాగిలాలని రప్పించగా అవి చుట్టుపక్కల తిరిగి ఆగిపోయాయి. అనంతరం తేజస్ మృతదేహాన్ని పోస్టుమార్టం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. మర్డర్ కు పాల్పడిన నిందితులుగా భావిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

మర్డర్ కేసులో ఇద్దరు నిందితులను రిమాండ్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్

మర్డర్ కేసులో ఇద్దరు నిందితులను జీడిమెట్ల పోలీసులు సోమవారం

రిమాండ్ చేశారు. ఏప్రిల్ 4వ తేదీన అయోధ్య నగర్లో జరిగిన హత్య కేసులో నిందితులిద్దరిని జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. పోలీసుల వివరాలు ప్రకారం...రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన హన్నురామ్ (38), సందీప్ కుమార్, సోను ముగ్గురు కలిసి అయోధ్య నగర్లోని ఓగదిలో అద్దెకు ఉంటున్నారు. ఈనెల నాలుగవ తేదీన సందీప్ కుమార్ , సోను బయట విధులు ముగించుకొని గదికి వచ్చేసరికి హన్నురామ్ వంట చేయకుండా పడుకొని ఉన్నాడు. ఇద్దరూ కలిసి అతని వంట ఎందుకు చేయలేదంటూ అడిగారు, దానికి hansram సరిగా జవాబు ఇయ్యకపోగా వారిద్దరిని దూర్భాషాలాడాడు. దీంతో కోపద్రిక్తులైన ఇద్దరు హన్నురామ్ తలపై బండకు మోదీ మెడకు తాడుని చుట్టి హత్య చేసి పారిపోయారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆదివారం రాత్రి నిందితులిద్దర్నీ అదుపులోకి తీసుకొని సోమవారం రిమాండ్ కి తరలించారు.

బాబాగూడ గ్రామం లో

ఉచిత మెగా వైద్య శిబిరం

శామీర్ పేట, ఏప్రిల్ 08 (ప్రజా కలం) : మెడిసిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సోమవారం శామీర్ పేట మండలం బాబా గూడా గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 118 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయగా, ఆపరేషన్ అవసరము ఉన్న 38 మందిని రెఫర్ చేశారు. వీరిని మెడిసిటీ ఆస్పత్రికి తరలించి ఉచిత ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రత్నదీప్, జీవన్, బబిత, మేఘన మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున, సత్యనారాయణ, జ్యోష్న, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, కారోబార్ రోజారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పరిధిలో నీటి ఎద్దడి తలెత్తకుండా తగు జాగ్రత్తలు పాటించాలి: కమిషనర్ వెంకట గోపాల్

శామీర్ పేట, ఏప్రిల్ 08 (ప్రజా కలం) : వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ తెలిపారు. సోమవారం తూముకుంట మున్సిపల్ కార్యాలయంలో వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలని అధికారులు, సిబ్బందితో చర్చించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో నీటి ఎద్దడి తలెత్తకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, 9912140798 ఫోన్లో శ్రీనివాస్ అందుబాటులో ఉంటాడని తెలిపారు.

తాగునీటి సమస్య, నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఈ నెంబర్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. తాగునీటి సమస్య, నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులున్న ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయనున్నట్లు చెప్పారు. మున్సిపల్ పరిధిలోని పలు నీటి బోరులను మరమ్మత్తులు చేసి ఉపయోగానికి సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో జనసంచారం ఎక్కువగా ఉన్న చోట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో జంతువులకు, పక్షులకు దాహార్తి తీర్చేందుకు నీటి తొట్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మున్సిపల్ ప్రజలు వారి వారి నివాసాలపై పక్షుల దాహార్తి తీర్చేందుకు నీటితోట్లను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న భవనాల వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ లోని ప్రజలు పన్నులో 5% సద్వినియోగం చేసుకునేలా చూడాలని చెప్పారు. ఈ వేసవిలో డిప్యూటీ ఇంజనీర్ సునీతను నోడల్ అధికారిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ సునీత, మున్సిపల్ మేనేజర్ శ్రావణ్ కుమార్, ఆర్వో భాస్కర్, హెచ్ఎం డబ్ల్యు, ఎస్ బి మేనేజర్ శ్రీనివాస్, వార్డు ఆఫీసర్, బిల్ కలెక్టర్లు, నీటి సరఫరా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మన ప్రాంత వాసులు కానీ కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులకు మన సమస్యలు ఎలా తెలుస్తాయి:రాగిడి లక్ష్మారెడ్డి

ప్రజాకలం/కుత్బుల్లాపూర్

మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అధ్యక్షతన చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 132-జీడిమెట్ల డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం కోసం, వారి భవిష్యత్తు కోసం అనునిత్యం పాటుపడే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అయితే ప్రజా సంక్షేమాన్ని వక్కకు పెట్టి కుర్చీ కోసం రాజకీయాలు చేసే పార్టీలు కాంగ్రెస్, బిజెపి లు అన్నారు. ఇలాంటి పార్టీలను మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడగొట్టి ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... వ్యాపారాలు చేసుకుని బిజెపి, కాంగ్రెస్ నాయకులకు ప్రజల సమస్యలు పట్టవని, పార్టీలకతీతంగా గత 25 ఏళ్లుగా సామాజిక కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్న రాగిడి లక్ష్మారెడ్డి లాంటి నాయకుడు ఎంపీగా ఉంటే నంక్షేమంతో పాటు అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. ఈవిషయాన్ని ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించే విధంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ధి రాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, గుమ్మడి మధుసూదన్ రాజు, కాలే నగేష్, కాలే గణేష్, జ్ఞానేశ్వర్, విజయ్ హరీశ్, నదిమ్ రాయ్, రాముడు యాదవ్, మల్లేశం, మహిళ నాయకురాలు అరుణ, ఇంద్రారెడ్డి, పద్మ, కల్పనా, శ్రీదేవిరెడ్డి, విల్లారెడ్డి, జార్జ్, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

తుర్కాపల్లి సెయింట్ మేరీస్ సెంట్రల్ స్కూల్లో ఉగాది సంబరాలు

శామీర్ పేట, ఏప్రిల్ 08 (ప్రజా కలం) : తుర్కపల్లి పరిధిలోని సెయింట్ మేరీస్ సెంట్రల్ స్కూల్లో సోమవారం ఉగాది సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సంబరాల్లో ప్రీ ప్రైమరీ నుంచి హై స్కూల్ వరకు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రైమరీ విద్యార్థిలు ఆటపాటలతో అలరించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు తెలుగువారి సాంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేశారు. పాఠశాల అధ్యాపక బృందం ఉగాది పచ్చడి చేసి విద్యార్థులకు పంచారు. ఈ కార్యక్రమానికి స్కూల్

కరెస్పాండెంట్ ఏళ్లు వరప్రసాద్ రెడ్డి పాల్గొని ఉగాది యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. స్కూల్ ఇంచార్జ్ గ్రేస్ మేడం, గౌసియా మేడం, స్కూల్ అధ్యాపక బృందం పాల్గొని ఈ సంబరాలు జరుపుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జిగా గొల్ల జాన్ నియామకం

ప్రజాకలం/కుత్బుల్లాపూర్

కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా గొల్ల జాన్ నియామించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నా పై నమ్మకంతో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జిగా నియమించినందున ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గేకి ,రాహుల్ గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి NSUI రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈపదవి నాకు అవకాశం కల్పించినందున మల్కాజ్గిరి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. గత ఎన్నికల్లో ఇదే పార్లమెంట్ నియోజకవర్గం నుండి రేవంత్ రెడ్డిని గెలిపించి చట్ట సభలకు పంపి వారి గలాన్ని విప్పి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో పథకాలను మన ముందుకు తీసుకొస్తున్నారు. పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకున్నట్లు అయితే మన ప్రాంతం అభివృద్ధి చేస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు సులువుగా చేరే విధంగా సునీత మహేందర్ రెడ్డి కృషి చేస్తారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు : కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్, ఏప్రిల్ 08 (ప్రజా కలం): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలకు కలెక్టర్ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అభిలషించారు. ప్రస్తుత శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్నివర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని ఆకాంక్షించారు.

మృణాల్.. హిట్టు పడకపోయినా సేఫే..

బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తెలుగులో ఫస్ట్ మూవీ సీతారామంతో అందరి మనసులు గెలుచుకుంది. సీతగా తనదైన అందం, అభినయంతో ఆకట్టుకుంది. టాలీవుడ్ ఆడియన్స్ మదిలో నిలిచిపోయింది. ఆ తర్వాత హాయ్ నాన్న సినిమాలో నాని సరసన అలరించింది. ఈ మూవీలో కూడా యాక్టింగ్ తో సినీ ప్రియులతో పాటు విమర్శకుల నుంచి ప్రశంసలు అందుకుంది. ఇటీవల ఫ్యామిలీ స్టార్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది మృణాల్. ఏప్రిల్ 5వ తేదీన విడుదలైన ఈ సినిమాలో విజయ్ దేవరకొండకు జోడీగా నటించింది. పరశురామ్ పెట్ల దర్శకత్వం వహించిన ఈ సినిమా మిక్స్ డ్ టాక్ అందుకుంది. చిత్ర యూనిట్ మాత్రం ఈ మూవీ ఫ్యామిలీ ఆడియన్స్ కు బాగా నచ్చుతున్నట్లు చెబుతోంది. ఈ మూవీతో టాలీవుడ్ లో మృణాల్ ఠాకూర్ హ్యాట్రిక్ హిట్ కొడుతుందని అంతా భావించారు. అయితే మృణాల్ సక్సెస్ జోష్ కు ఫ్యామిలీ స్టార్ చిత్రం బ్రేక్ వేసింది. కానీ ఈ మూవీలో మృణాల్ పాత్ర అందరినీ మెప్పిస్తుంది. ఫస్టాఫ్ లో ఈ బ్యూటీ ఇందు రోల్ లో నవ్వుతూ ఎంతో అందంగా స్క్రీన్ పై కనిపిస్తోంది. సెకండాఫ్ లో కూడా ఆమె భావోద్వేగాలను బాగానే పండించింది. డైరెక్టర్ రాసిన స్క్రిప్ట్ కు, పాత్రకు న్యాయం చేసింది. కానీ దర్శకుడు.. మృణాల్ రోల్ ను పూర్తిగా డెవలప్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. విజయ్ దేవరకొండ తో ఆమె కెమిస్ట్రీలో ఫ్రెష్ నెస్ కొరవడింది. సెకండాఫ్ లో మృణాల్ రోల్ కు పెద్ద స్కోప్ కూడా కనపడలేదు. కాబట్టి ఫ్యామిలీ స్టార్ రిజల్ట్.. మృణాల్ ఠాకూర్ ను పెద్ద బాధపెట్టలేదని చెప్పవచ్చు. డైరెక్టర్ స్క్రిప్ట్ వర్క్ బాగా చేసుంటే ఆమె యాక్టింగ్ తో ఇంకా అదరగొట్టేసి ఉండేది. అందుకే ఫ్యాన్స్, నెటిజన్లు ఆమెపై పెద్దగా ట్రోల్స్ చేయడం లేదు. చాలా వరకు సపోర్ట్ చేస్తూనే వస్తున్నారు. ఇక డైరెక్టర్ పరశురామ్ పై ఈ మూవీ ఎఫెక్ట్ గట్టిగానే పడిందని చెప్పవచ్చు. తన కొత్త సినిమా విషయంలో ఆయన ఇబ్బందులు ఎదుర్కొంటారు. పెద్ద హీరోను ఒప్పించడం కొంచెం కష్టమే. విజయ్ దేవరకొండ కు కూడా ఈ మూవీ ఎదురుదెబ్బే. లైగర్ డిజాస్టర్ తర్వాత ఖుషితో పర్వాలేదనిపించిన విజయ్.. ఈ సినిమాతో భారీ హిట్ కొడదామని అనుకున్నా కుదరలేదు. మరి విజయ్, మృణాల్.. కొత్త చిత్రాలు ఎలా ఉంటాయో చూడాలి.

అందరికీ అన్నీ నచ్చాలనేం లేదు: రష్మిక

'యానిమల్'లో గీతాంజలి పాత్రలో తనదైన నటనతో అభిమానుల్ని మెప్పించింది రష్మిక. విమర్శలతోపాటు ప్రశంసలు అందుకున్న ఈ చిత్రంలో కర్వాచౌత్ పండగ సందర్భంలో వచ్చే సన్నివేశంలో డైలాగులు సరిగ్గా చెప్పలేదంటూ ఆమె విమర్శలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆమెపై వస్తోన్న ట్రోల్స్ గురించి స్పందిస్తూ... ''యానిమల్'లో కొన్ని సన్నివేశాల్లో నా ముఖం, నటన, డైలాగ్ చెప్పే విధానం బాగాలేదని విమర్శిస్తున్నారు. అందులో కర్వాచౌత్ సన్నివేశం గురించి ఎక్కువ ట్రోల్స్ చేస్తున్నారు. కానీ.. ఆ సన్నివేశం ఈ సినిమాకే ప్రత్యేకం. ఒక్క సీన్‌లోనే ఎన్నోరకాల హావభావాల్ని పలికించాల్సి వచ్చింది. దానికోసం నేనెంత కష్టపడ్డానో నాకు మాత్రమే తెలుసు. అందులో నా నటన చూసి సెట్లో, థియేటర్లలో మంచి ప్రశంసలు వచ్చాయి. విచిత్రమేంటంటే.. 9 నిమిషాల సీన్‌లో 10 సెకన్ల డైలాగ్ బాగాలేదని నన్ను ట్రోల్స్ చేశారు. ఇలాంటి వాటిని నేను పట్టించుకోను. ఎలాంటి సన్నివేశాలకి ఏ విధంగా నటించాలో నాకు తెలుసు. అయినా ఎవరి అభిరుచి వాళ్లది. అందరికీ అన్నీ నచ్చాలని లేదు కదా'' అంటూ చెప్పుకొచ్చింది రష్మిక. ప్రస్తుతం 'పుష్ప 2', 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రీకరణలో ఉందామె.

కల్కి.. నాగ్ అశ్విన్ ప్లాన్ వేరే లెవల్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులతో పాటు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ ఎంతో ఎదురుచూస్తున్న చిత్రం కల్కి 2898 ఏడీ. సూపర్ హీరో కాన్సెప్ట్ తో సైన్స్ ఫిక్షన్ డిస్టోపియన్ మూవీగా యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. మే9వ తేదీన విడుదల కావాల్సి ఉన్న ఈ సినిమా రిలీజ్ పోస్ట్ పోన్ అవ్వడం ఖాయమే అన్నట్లు తెలుస్తోంది. మేకర్స్ కొత్త డేట్ ను కూడా లాక్ చేశారని వార్తలు వస్తున్నాయి అయితే ఈ సినిమా షూటింగ్ దాదావు పూర్తి అయినట్లు టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం హాలీవుడ్ నిపుణులు వీఎఫ్ ఎక్స్ వర్క్ పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే భారీ అంచనాలు క్రియేట్ చేసిన ఈ సినిమా.. హాలీవుడ్ రేంజ్ లో ఉండబోతోందని మేకర్స్ ఇన్ డైరెక్ట్ గా సంకేతాలు ఇచ్చారు. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్ ను ప్రకటించనున్నారు. ఆ రోజు నుంచి ప్రమోషన్లు కూడా స్టార్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా మూవీ రిలీజ్ కు ముందు ఫ్యాన్స్ కు బిగ్ సర్ప్రైజ్ ఇచ్చేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సినిమా కథను విడుదలకు ముందే చెప్తారంటూ టాక్ వినిపిస్తోంది.

సాయిపల్లవికి అక్కడ అన్ని కోట్లు ఇస్తున్నారా?

నేచురల్ పెర్ఫార్మర్ సాయిపల్లవి ఎంతటి ప్రతిభావంతురాలన్నది చెప్పాల్సిన పనిలేదు. కటౌట్ కాకపోయినా తనలో ఉన్న కంటెంట్ తో రాణిస్తోన్న నటి ఆమె. అందుకే ఎంత మంది కొత్త భామలొచ్చినా ఆమెకి పోటీ కాదనే చెప్పాలి. నెంబవర్ వన్ రేసులో ఎంతమంది హీరోయిన్లు ఉన్నా! సాయి పల్లవికంటూ ప్రత్యేకమైన ట్రాక్ వేసుకుని ముందు కెళ్తుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కేవలం డీసెంట్ పాత్రల మాత్రమే చేస్తుంది. అందులోనూ నటనకు ఆస్కారం ఉండాలి. ఇలా తనకంటూ కొన్ని నియమ నిబంధనలున్నాయి. ఆ ప్రకారం ముందుకెళ్తుంది. అందుకు తగ్గ అవకాశాలే అమ్మడు అందుకుంటుంది. ఇక్కడ ఆమె ఒక్కో సినిమాని నాలుగు నుంచి ఐదు కోట్లు పారితోషికం అందుకుంటుంది. నిర్మాతల్ని అధికంగా డిమాండ చేస్తోందనిగానీ.... అదనపు భారాలు మోపుతుందని గానీ ఏ నాడు తెరపైకి వచ్చింది లేదు. ఎందుకంటే అమ్మడు ఇండస్ట్రీలో కొన్ని ఎథిక్స్ తో ముందుకెళ్లుంది. ఎంతో డౌన్ ఎర్త్ ఉంటుంది. తాను హీరోయిన్ అనే ఫీల్ ని పక్కనబెట్టి అందరితో కలిసి పోయే మనస్థత్వం గలది. ఆ రకమైన లక్షణం కూడా పల్లవిని తెలుగు ఆడియన్స్ ని మరింత దగ్గర చేసింది. ప్రస్తుతం సాయి పల్లవి బాలీవుడ్ లో 'రామాయణ్' లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో సీత పాత్రలో నటిస్తోంది. మరి ఈ సినిమాకి అమ్మడు తీసుకునే పారితోషికం ఎంతో తెలిస్తే స్టన్ అవ్వడం ఖాయం. అవును అక్షరాల 10 కోట్లకు పైగానే పారితోషికం తీసుకుంటుందిట. దక్షిణాది పారితోషికంతో పొల్చితే అక్కడ రెట్టింపు అందుకుంటుందని తెలుస్తోంది. మరి డిమాండ్ చేయని హీరోయిన్ కి అంత ఎందుకు ఇస్తారు? అంటే ఇక్కడ తన మార్కెట్ ని బాలీవుడ్ పెంచినట్లు సమాచారం. ఇన్ని కోట్లు ఇవ్వండని సాయిపల్లవి అడగలేదుట. తన ప్రతిభని...ఫాలోయింగ్ ని చూసి దర్శక-నిర్మాతలు ఆమాత్రం చేయాలని నిర్ణయించి ఇచ్చినట్లు ఇన్ సైడ్ టాక్ వినిపిస్తుంది.

వైట్ అండ్ వైట్ లో టాలీవుడ్ హాట్ బ్యూటీ!

తెలుగమ్మాయి శోభిత దూళిపాళ సక్సెస్ గురించి చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్ టూ హాలీవుడ్ వయా టాలీవుడ్ మీదగా దూసుకెళ్లిన బ్యూటీ. ఓ తెలుగు నటి ఇంగ్లీష్ సినిమా చేయడం అన్నది నిజంగా ప్రశంసించదగ్గ విషయం. ఎంతో మంది తెలుగు భామలున్నా! ఎవరికీ సాధ్యం కానిది శోభిత సాధ్యం చేసి చూపించింది. సినిమా ఛాన్స్ అనేది ఇండియాలో ఎంత కష్టమో అందరికీ తెలిసిందే. సొంత భాషలో యాచిస్తేగానీ అవకాశాలు రావు. అలాంటిది ఏకంగా భాషకానీ భాషలో..దేశం కానీ దేశంలో వరల్డ్ లోనే ఫేమస్ అయ్యే హాలీవుడ్ లో అవకాశం అందుకుని షెభాష్ అనిపించింది శోభిత. ఆమె హాలీవుడ్ లో మంకీ మ్యాన్ అనే సినిమాలో నటించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 5న ఆ చిత్రం రిలీజ్ అయింది. కేవలం ఇంగ్లీష్ లో మాత్రమే రూపొందిన సినిమా త్వరలో ఓటీటీలో వస్తే ఇండియన్స్ చూసే అవకాశం ఉంది. అంతవరకూ మంకీ మ్యాన్ కోసం వెయిట్ చేయక తప్పదు. ఇక బ్యూటీ సినిమా ప్రమోషన్ కోసం రకరకాల కార్యక్రమాల్లో పాల్గొంది. అందులో భాగంగా హాలీవుడ్ కల్చర్ కు తగ్గట్టు మౌల్డ్ అయి నడుచుకుంటుంది. తాజాగా అలాంటి ఈవెంట్ కి సంబంధించిన ఫోటో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. లాస్ ఏంజిల్స్‌లోని చారిత్రాత్మక చైనీస్ థియేటర్‌లో మంకీ మ్యాన్ రెడ్ కార్పెట్‌పై హొయలు పోయేందుకు అమ్మడు ఇలా ముస్తాబైంది. వైట్ కలర్ డిజైనర్ దుస్తుల్లో అమ్మడు చెమల పిల్లి బ్యూటీని తలపిస్తుంది. వైట్ అండ్ వైట్ లో శోభిత ఎంతో అందంగా కనిపిస్తుంది. అమ్మడి హెయిర్ స్టైల్..మ్యాకప్....చెవులీలు ప్రతీది ప్రత్యేకంగా ఫోకస్ చేసాయి. రెడ్ కార్పెట్ పై నడిచముందు క్యాప్చర్ చేసిన పిక్ ఇది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. శోభిత అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు గుప్పించి అభిమానం చాటుకుంటున్నారు.

పెళ్లిచేసుకున్నా మాజీలందరితో ప్రెండ్లీగానే!

మాజీ విశ్వసుందరి సుస్మితా సేన్ ప్రేమాయాణాలు..వాటి బ్రేకప్ స్టోరీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే పది మందితో రిలేషన్ షిప్ బ్రేకప్ అయింది. ప్రస్తుతం 11వ నెంబర్ లో లలిత్ మోడీ ఉన్నాడా? లేడా? అన్నది తెలియదు. రోహమాన్ షాల్ కి బ్రేకప్ చెప్పిన అనంతరం జీవితంలోకి లలిత్ మోదీని ఆహ్వానించింది. అతడిని పెళ్లి చేసుకుంటున్నట్లు కూడా ప్రకటించింది. దీంతో సుస్మిత ప్రేమ కహానీలకు ఇక్కడితో పుల్ స్టాప్ పడుతుందని అంతా భావించారు. కానీ ఆ తర్వాత ఏం జరిగిందో ఏమో గానీ మళ్లీ పెళ్లి ఊసు రాలేదు. ఇద్దరు కలిసి ఉన్న ఫోటోలు నెట్టింట లీక్ అవ్వలేదు. ఆ రిలేషన్ షిప్ కూడా బ్రేకప్ అయిందా? అన్నది ఓ సందేహం. ఇదే సమయంలో పక్కనబెట్టిన మాజీని మళ్లీ లైన్ లోకి తెస్తుందా? అన్న సందేహం వచ్చేలా అప్పట్లో ఓ డౌట్ క్రియేట్ చేసింది. సుస్మితా సేన్-రోహమాన్ షాల్ ఇద్దరు జంటగా షాపింగ్ చేసిన వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవ్వడంతోనే ఈ సందేహం వచ్చింది. కానీ అది నిజమవ్వలేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సుస్మితా సేన్ తన జీవితం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. నా జీవితం తెరిచిన పుస్తకం. నిజాయితీగా జీవించడం ఇష్టం. మనం తీసుకునే నిర్ణయాలు బాధపెట్టాయా? తప్పు చేసామా? అన్నది పట్టించుకోను. ఒకవేళ ఎవరినైనా పెళ్లి చేసుకున్నా.. నా మాజీ లవర్లతో స్నేహంగానే మెలుగుతాను. కానీ అది కొంచెం కష్టంగానే ఉంటుంది. అయినా చేస్తాను. ఎందుకంటే ఎదుట వారిని నొప్పించాలన్నది నా మనస్తత్వం కాదు. కొన్ని ప్రయాణాలు కొంత కాలమే కొనసాగుతాయి. ఆ తర్వాత ఏవో కారణాలతో బ్రేక్ అవుతుంటాయి. అంత మాత్రానా? ఎదుట వారిని నొప్పించకూడదు అన్నది నా అభిమాతం- అని తెలిపింది. మొత్తానికి సుస్మితాసేన్ మాటల్ని బట్టి అమ్మడు మృదు స్వభావి గలదని తెలుస్తోంది. బ్రేకప్ అయినంత మాత్రాన శత్రువులాగా మారకూడదు. స్నేహితులు గా కలిసి ఉండటంలో తప్పు లేదన్న అభిప్రాయం కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ వయసు 48 ఏళ్లు. మరో రెండేళ్లలో అర్ధ సెంచరీకి చేరుకుంటుంది.

హీరోయిన్ కి ఫస్ట్ షాక్..!

హిందీ లో సీరియల్స్ చేస్తూ క్రేజ్ తెచ్చుకున్న మృణాల్ ఠాకూర్ స్మాల్ స్క్రీన్ క్రేజ్ తోనే మరాఠి సినిమాల్లో ఛాన్స్ అందుకుంది. మరాఠి లో వరుసగా 3 సినిమాలు చేసిన అమ్మడు 2018 నుంచి 2021 వరకు హిందీలో ఏడు సినిమాల దాకా చేసింది. అందులో హృతిక్ రోషన్ తో చేసిన సూపర్ 30, జెర్సీ సినిమాలు ఉన్నాయి. ఆ తర్వాత 2022 లో సీతారామం సినిమాతో తెలుగు ఎంట్రీ ఇచ్చింది మృణాల్. అమ్మడి కెరీర్ సీతారామం ముందు వరకు ఒకలా ఉంటే ఆఫ్టర్ సీతారామం ఫుల్ జోష్ అందుకుంది. సీతారామం సినిమా తెలుగులో సూపర్ హిట్ అయ్యాక హిందీలో కూడా డబ్ చేసి రిలీజ్ చేయగా అక్కడ కూడా మంచి ఫలితాన్ని అందుకుంది. సీతారామం క్రేజ్ తో తెలుగులో హాయ్ నాన్న ఛాన్స్ అందుకున్న మృణాల్ ఆ సినిమాతో కూడా సక్సెస్ అందుకుంది. మరో పక్క బాలీవుడ్ లో కూడా వరుస అవకాశాలతో దూసుకెళ్తుంది మృణాల్ ఠాకూర్. అయితే తెలుగులో విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ మాత్రం అమ్మడికి షాక్ ఇచ్చింది. పరశురామ్ డైరెక్షన్ లో విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన ఫ్యామిలీ స్టార్ సినిమా టీజర్, ట్రైలర్ తో ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ చూస్తామని అనిపించినా ఆశించిన స్థాయిలో మాత్రం లేదని చెబుతున్నారు. ముఖ్యంగా రెండు హిట్లు అందుకున్న మృణాల్ ఠాకూర్ ని ఫ్యామిలీ స్టార్ లో సరిగా వాడుకోలేకపోయారని అంటున్నారు. మృణాల్ హిట్ సెంటిమెంట్ ఫ్యామిలీ స్టార్ కి కలిసి వస్తుందని భావించినా సినిమా ఫస్ట్ డే మాత్రం మిక్స్డ్ టాక్ తెచ్చుకుంది. సమ్మర్ కాబట్టి ఫ్యామిలీ ఆడియన్స్ ఏమైనా ఈ సినిమాను ఎంకరేజ్ చేస్తే చెప్పలేం కానీ గీతా గోవిందం కాంబో అంచనాలను మాత్రం ఫ్యామిలీ స్టార్ అందుకోలేదని మాత్రం స్పష్టంగా అర్థమవుతుంది. అంతేకాదు తెలుగులో తన సినిమాకు ఇలాంటి రెస్పాన్స్ రావడం మృణాల్ కి షాక్ ఇచ్చినట్టే అయ్యింది. సీతారామం, హాయ్ నాన్న రెండు సినిమాలు మొదటి షో నుంచే హిట్ టాక్ తెచ్చుకున్నాయి. ఫ్యామిలీ స్టార్ మాత్రం అలా జరగలేదు. సినిమాలు హిట్లు పడుతుంటే ఛాన్సులు రావడం కామనే కానీ ఫ్లాపులు వస్తే మాత్రం స్టార్ హీరో అయినా.. స్టార్ హీరోయిన్ అయినా పక్కన పెట్టేస్తారు. సో ఫ్యామిలీ స్టార్ రిజల్ట్ మృణాల్ కెరీర్ పై ఎలాంటి ఎఫెక్ట్ పడుతుందో చూడాలి.

తెలుగు 'సూపర్ హీరో'కి కొత్త జోడీ దొరికింది!

టాలీవుడ్ లో మొదటి సూపర్ హీరో కాన్సెప్ట్ తో వచ్చిన హనుమాన్ సినిమాతో తేజ సజ్జా భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాడు. సంక్రాంతి కానుకగా వచ్చిన హనుమాన్ టాలీవుడ్ ఇండస్ట్రీలో భారీ విజయాలు సాధించిన సినిమాల జాబితాలో చేరి పోయింది. హనుమాన్ కి సీక్వెల్ కి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. ఆ గ్యాప్ లో తేజ సజ్జా ఓ భారీ కమర్షియల్ ఎంటర్ టైనర్ ను చేసేందుకు సిద్ధం అయ్యాడు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమా లో తేజ సజ్జా హీరోగా నటించబోతున్నట్లుగా ఇప్పటికే క్లారిటీ వచ్చింది. అదే సినిమాలో మరో హీరోగా మంచు మనోజ్ నటించబోతున్నాడు. ఇద్దరు హీరోలుకలిసి నటించబోతున్న భారీ మల్టీ స్టారర్ మూవీ లో హాయ్ నాన్న మూవీ లో నటించి మెప్పించిన ముద్దుగుమ్మ రితికా నాయక్ ను ఒక హీరోయిన్ గా ఎంపిక చేయడం జరిగింది. తేజ కు జోడీగా రితికా నటించబోతుందని సమాచారం అందుతోంది. ఈ మధ్య కాలంలో టాలీవుడ్ లో ఈమెకు మంచి గుర్తింపు దక్కింది. హాయ్ నాన్నకు ముందు అశోక వనంలో అర్జున కళ్యాణం సినిమా లో కూడా హీరోయిన్ గా నటించిన రితికా నటించి మెప్పించింది. రితికా తెలుగు లో ముందు ముందు భారీ సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయి. అందంతో పాటు నటనతో అలరించే సత్తా ఈ అమ్మడి సొంతం. అందుకే తేజతో నటించబోతున్న ఈ సినిమా హిట్ అయితే ముందు ముందు స్టార్ హీరోలకు జోడీ కట్టే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి మన సూపర్ హీరో తేజ కి కొత్త జోడీ దొరికింది.

స్పటిక లింగానికి అభిషేకం నిర్వహించిన జెడ్పి చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 08, (ప్రజా కలం)

సరూర్నగర్ పట్టణ పరిధిలోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ కాశి వైద్యనాథ దేవస్థానం లో గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న నిత్యాన్నదానం కార్యక్రమంలో భాగంగా ఈరోజు సరూర్నగర్ గోల్డెన్ వాకర్స్ టీం ఆర్యవైశ్య గ్రూపు వారు అమావాస్య ప్రత్యేక భోజనాల ను 500 మంది భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి తీగల అనిత హరినాథ్ రెడ్డి హాజరై బంగారు మైసమ్మ అమ్మవారికి

వైద్యనాథునికి స్పటిక లింగానికి ప్రత్యేక అభిషేకములు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదానంలో తీగల అనిత హరినాథ్ రెడ్డి స్వయంగా వడ్డించి 500 మందికి అమావాస్య భోజనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తీగల అనిత హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ సరూర్నగర్ పట్టణంలో అనతికారంలోనే బంగారు మైసమ్మ దేవాలయాన్ని భక్తులకు అందుబాటులో తెచ్చే విధంగా స్పటిక లింగము.వైద్యనాథుడు గణపతి సుబ్రహ్మణ్యస్వామి ధన్వంతరి నారాయణుడు ఆంజనేయస్వామి నవగ్రహాలు విగ్రహాలను స్థాపించి ఒక పుణ్య క్షేత్రం గా దేవాలయన్ని తీర్చిదిద్ది ముఖ్యంగా ప్రతిరోజు 200 మందికి "నిత్యాన్న దానం" పథకాన్ని ప్రతి అమావాస్యనాడు 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దేవాలయం ఫౌండర్ ట్రస్టీలు బేరా బాలకిషన్(బాలన్న) ఆకుల అరవింద్ గార్లను తీగల అనిత రెడ్డి ప్రత్యేకంగా కొనియాడారు. దేవాలయంలో గోశాలను కూడా నిర్వహించడం చాలా మంచి కార్యక్రమాన్ని ప్రారంభించడం కూడా ఒక గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నల్లెంకి ధనరాజ్ గౌడ, భార్గవ రాజ్ గౌడ్,అరుణ, రోజా,సరూర్నగర్ గోల్డెన్ వాకర్స్ టీం సభ్యులు నాగేష్ గుప్తా, ప్రభాకర్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, కే ఎస్ గుప్తా, చోలేటి ఆనంద్ గుప్తా, మూర్తి, ఉప్పల వెంకటేశం, లతో పాటు వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, ఏప్రిల్ 08, (ప్రజా కలం)

జిల్లా ప్రజలకు కలెక్టర్ శశాంక ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు కలెక్టర్ శశాంక్ తెలిపారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అభిలషించారు.ప్రస్తుత శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని ఆకాంక్షించారు.

ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం,ఏప్రిల్ 08, (ప్రజా కలం)

కోట్లాదిమంది తెలుగు ప్రజలందరికీ మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శ్రీక్రోధినామ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, నూతన సంవత్సరం అందరి జీవితాల్లో నూతన వెలుగులు ప్రసాదించాలని ఈ సందర్భంగా సబితమ్మ కోరుకున్నారు. షడ్రుచుల సమ్మేళనం సంబరాల సూర్యోదయం, పంచాంగ శ్రవణం, వసంత కోయిల గానం తోపాటు వచ్చేదే తెలుగు వారి పండగ ఉగాది అని అన్నారు.ఈ నూతన తెలుగు సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితం కొత్త ఆశలు ,ఆశయాలు ,ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ కోట్లాదిమంది తెలుగు ప్రజలందరికి శ్రీక్రోధి నామ తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

అందరికీ ఆదర్శంగా నిలిచిన కందకట్ల సిద్దు రెడ్డి

చల్లటి మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన కందకట్ల సిద్దు రెడ్డి,కౌన్సిలర్ మేకల వెంకటేష్

శంషాబాద్, ఏప్రిల్ 08, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం కేంద్రంలో ఎండాకాలంలో వాహనదారులు పేద ప్రజలకు దాహం తీర్చడానికి చల్లటి మజ్జిగ కేంద్రాన్ని కందకట్ల సిద్దు రెడ్డి,కౌన్సిలర్ మేకల వెంకటేష్ కలిసి ప్రారంభించారు. కందకట్ల సిద్దు రెడ్డి నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా కందకట్ల సిద్దు రెడ్డి నిలిచారు. సోమవారం నాడు శంషాబాద్ మండల కేంద్రంలో బ్రిడ్జ్ కింద వాహనదారులు వచ్చిపోయే ప్రజల కోసం ఎండాకాలం త్రాగు నీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రజల దాహాన్ని తీర్చడానికి సిద్దు రెడ్డి ముందుకు వచ్చి వాటర్ కాకుండా చల్లని మజ్జిగ అందిస్తూ సామాజిక సేవలో భాగంగా తన సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సిద్దు రెడ్డి తెలిపారు. చల్లటి మజ్జిగ ఎండాకాలం పూర్తి అయ్యేవరకు ప్రజలకు అందించడం జరుగుతుందని ఈ చల్లటి మజ్జిక ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిద్దు రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ కౌన్సిలర్ మేకల వెంకటేష్, సిద్దు రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బూత్ అధ్యక్షులే పార్టీలో సుప్రీం

- చేవెళ్ల ఎంపీగా కేవీఆర్ విజయం ఖాయం
- ఎమ్మెల్యేలుగా ఓడినా ఎంపీలను గెలిపించుకోవాలి
-అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం, ఏప్రిల్ 08, (ప్రజా కలం)

ప్రతీ కార్యకర్తకు, ఓటరుకు, పార్టీకి అనుసంధానంగా ఉండేది ఒక్క బూత్ అధ్యక్షుడే అని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలో జరిగిన చేవెళ్ల పార్లమెంట్ బూత్ అధ్యక్షుడు సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ ఎమ్మెల్యేలుగా ఓడినా ఎంపీని గెలిపించుకుంటే పార్టీకి, మనకు విలువ ఉంటుందన్నారు.

10 ఏళ్ల పాలనలో ప్రధానమంత్రి మోడీజీ ఎలాంటి అవినీతి లేకుండా పాలించారో కొండా విశ్వేశ్వర్ రెడ్డి సైతం మచ్చ లేని నాయకులని కొనియాడారు. భారీ మేజార్టీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు శ్రీరాములు యాదవ్.ఈకార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేము లీడర్లగా కాదు కార్యకర్తగా పని చేస్తాం

- ఎంపీ ఎన్నికల్లో బీజేపీకే మా మద్దతు
- బిఎంఎస్ (తెల్కమ్) నాయకుల ప్రతీన
- రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం, ఏప్రిల్ 08, (ప్రజా కలం)

నాడు వాజ్ పేయ్ గారి నుంచి నేడు మోడీజీ వరకు మేమంతా బీజేపీతోనే ఉన్నామని గుర్తుచేశారు టెలికాం శాఖ ఉద్యోగులు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ కార్యాలయంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల ఇబ్బందులు తీర్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. వారికి రావాల్సిన రిటైర్డ్ బెనిఫిట్స్ అన్ని అందేలా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని అందెల శ్రీరాములు హామీ ఇచ్చారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం కారణంగానే బిఎస్ఎన్ఎల్ పూర్తి దెబ్బతిని ఉద్యోగ, ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2జీ కుంభకోణంతో ప్రైవేటు కంపెనీలకు కాంగ్రెస్ లబ్ది చేసిందన్నారు.ప్రస్తుతం చేవెళ్ల పార్లమెంట్ లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మేజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని అందెల కోరారు. నిన్నటి వరకు బీఆర్ఎస్ నేడు స్కామ్ ల కాంగ్రెస్ లో చేరిన రంజిత్ రెడ్డి ఓడించాలని సూచించారు. ఈకార్యక్రమంలో బడంగ్ పేట బీజేపీ నాయకులు సహా బీఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కేఎల్ఆర్

మహేశ్వరం, ఏప్రిల్ 08, (ప్రజా కలం)

కోట్లాదిమంది తెలుగు ప్రజలందరికీ మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కేఎల్ఆర్ శ్రీక్రోధినామ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, తెలుగు నూతన సంవత్సరం అందరి జీవితాల్లో నూతన వెలుగులు ప్రసాదించాలని ఈ సందర్భంగా కేఎల్ఆర్ కోరుకున్నారు. షడ్రుచుల సమ్మేళనం సంబరాల సూర్యోదయం, పంచాంగ శ్రవణం,వసంత కోయిల గానం తోపాటు వచ్చేదే తెలుగు వారి పండగ ఉగాది అని అన్నారు.ఈ నూతన తెలుగు సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితం కొత్త ఆశలు ,ఆశయాలు ,ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ కోట్లాదిమంది తెలుగు ప్రజలందరికి శ్రీక్రోధి నామ తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ శశాంక్

రాజేంద్ర నగర్, ఏప్రిల్ 08, (ప్రజా కలం)

అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి రాజకీయ పక్షాల కు నామినేషన్ విధానంపై మరియు ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి రిటర్నింగ్ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ వివరించారు.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం కలెక్టర్, రంగారెడ్డి జిల్లా తహశీల్దార్ కార్యాలయం రాజేంద్ర నగర్ మండలంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారి కలెక్టర్ రంగారెడ్డి జిల్లా మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారి, 10– చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయం తహశీల్దార్ రాజేంద్రనగర్ మండల కార్యాలయం లో ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. తేదీ 10.04.2024 నుండి రాజేంద్ర నగర్ మండల కార్యాలయము నందు హెల్ప్ డెస్క్ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్నమని తెలిపారు.కలెక్టర్ రాజకీయ పక్షాల కు నామినేషన్ విధానంపై ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి,ఆర్ డి ఓ రాజేంద్ర నగర్, తహశీల్దార్ రాజేంద్ర నగర్ మరియు బి ఆర్ ఎస్ , ఎం ఐ ఎం కాంగ్రెస్, సిపిఐ , బీజేపీ, తెలుగు దేశం పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ శశాంక్

రాజేంద్ర నగర్, ఏప్రిల్ 08, (ప్రజా కలం)

అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి రాజకీయ పక్షాల కు నామినేషన్ విధానంపై మరియు ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి రిటర్నింగ్ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ వివరించారు.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం కలెక్టర్, రంగారెడ్డి జిల్లా తహశీల్దార్ కార్యాలయం

రాజేంద్ర నగర్ మండలంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారి కలెక్టర్ రంగారెడ్డి జిల్లా మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారి, 10– చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయం తహశీల్దార్ రాజేంద్రనగర్ మండల కార్యాలయం లో ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. తేదీ 10.04.2024 నుండి రాజేంద్ర నగర్ మండల కార్యాలయము నందు హెల్ప్ డెస్క్ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్నమని తెలిపారు.కలెక్టర్ రాజకీయ పక్షాల కు నామినేషన్ విధానంపై ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి,ఆర్ డి ఓ రాజేంద్ర నగర్, తహశీల్దార్ రాజేంద్ర నగర్ మరియు బి ఆర్ ఎస్ , ఎం ఐ ఎం కాంగ్రెస్, సిపిఐ , బీజేపీ, తెలుగు దేశం పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వృద్ధులకు స్టాండ్లు చేతి కర్రలు పంపిణీ చేసిన మాజీ వార్డు సభ్యులు వీరా చారి

శంషాబాద్, ఏప్రిల్ 08, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామంలో మాజీ వార్డు సభ్యులు వీరా చారి వృద్ధులకి చేతి కర్రలు, స్టాండ్లు ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యులు వీరా చారి మాట్లాడుతూ నడవడానికి ఇబ్బంది పడుతున్న వృద్ధులకి కూర్చుంటే లేవడానికి ఇబ్బంది పడుతున్న వృద్ధులకు చేతి కర్రలు స్టాండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వృద్ధులకు నడవడం వలన వాళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని అవసరమని భావించి వారికి సహాయం చేయాలని ఉద్దేశంతో కర్రలను స్టాండ్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఈశ్వర్ , బాలరాజ్ గౌడ్ , మల కృష్ణ , కుమ్మరి జంగయ్య , బల్వంత్ రెడ్డి , కశ్యప్ కుమార్ ,సంజు , ప్రవీణ్ , శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.



నెరవేరిన పొంగులేటి శపథం

ప్రజా కలం ప్రత్యేకం..

పొంగులేటి అంటే ఫ్లవరనుకుంటివా ఫైరూ ఒకే ఒక్క మాట చెపుతున్నా జాగ్రత్తగా వినండి.. రాసిపెట్టుకోండి.. ఒక్కరంటే ఒక్కరు కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ గేటు తాకనివ్వను.. శీనన్న చెప్పిండంటే ఎంతవరకైనా వెళతాడు.. చెప్పిందే చేస్తాడు.. చేసేదే చెపుతాడు.. హూరా హూరీగా గత డిసెంబర్ నెలలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో నేరుగా సీఎం కేసీఆర్‌కే సవాల్ విసిరి తన సత్తా ఏంటో చెప్పకనే సవాల్ విసిరిన నాయకుడు ఎవరో ఇప్పటికే మీకు అర్థమై ఉంటుంది.. అవునే అతనే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. నాడు సీఎం కేసీఆర్‌కు ఏ సమయంలో చాలెంజ్ చేశాడో ఏమో కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కరు కూడా లేకుండా పోయారు. ఎన్నికలకు ముందు ఎంతో పటిష్టంగా కనిపించి, శాసనసభ ఎన్నికల్లో పదికి పది గెలుస్తామని ధీమాగా ఎన్నికల్లోకి దిగిన బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లాలో దిగ్గజ నాయకుల్కెన తుమ్మల, పొంగులేటిని పోగొట్టుకుని భారీ మూల్యం చెల్లించుకుందన్న చర్చ జరుగుతోంది. ఒక విషయానికి వస్తే ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ తరపున గెలిచిన ఒక్కగానొక్క భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకటరావు ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు.

- జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఖాళీ
- భద్రాద్రి జిల్లాలో బీఆర్ఎస్‌కు భారీ షాక్
- ఉన్న ఒక్కగానొక్క ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు కాంగ్రెస్‌లో చేరిక
- బీఆర్ఎస్‌పై పొంగులేటి చేసిన సవాల్ నెరవేరిన వైనం

పాలేరు ఏప్రిల్ 08 (ప్రజా కలం న్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గులాబీ పార్టీ ఖాళీ అయింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆ పార్టీని వీడటంతో బీఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ అయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో ఆ పార్టీకి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ఏకైక ఎమ్మెల్యే జారిపోయి నట్లయింది.

పదికి పది స్థానాల్లో కాంగ్రెస్..

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత ఎన్నికలకు ముందు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు చేసిన సవాల్ పూర్తి స్థాయిలో నెగ్గింది. "ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఏ ఒక్క టీఆర్ఎస్ అభ్యర్థిని అసెంబ్లీ గేటు తాకనివ్వను.." అని పొంగులేటి చేసిన శపథం నెరవేరింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 10 స్థానాల్లో ఎనిమిది స్థానాలను కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో కైవసం చేసుకోగా పొత్తు నేపథ్యంలో సీపీఐకి కేటాయించిన కొత్తగూడెంలోనూ కాంగ్రెస్ కూటమి నెగ్గింది. దీంతో 9 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించినట్లయింది. కాగా భద్రాచలం స్థానంలో ప్రముఖ వైద్యుడు తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ తరఫున పోటీ చేసి స్వల్ప మెజారిటీతో గెలుపొందారు. అయితే ఎన్నికల ఫలితాల్లో ఆయన విజయం సాధించినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరతారన్న ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడంతో పాటు మహబూబాబాద్ ఎంపీ నియోజకవర్గ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సైతం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొనడం తీవ్ర చర్చకు దారితీసింది. అలాగే శనివారం సాయంత్రం పార్టీ అగ్రనేత రాహుల్ నేతృత్వంలో హైదరాబాదులోని తుక్కుగూడలో జరిగిన భారీ బహిరంగ సభలోనూ వెంకటరావు పాల్గొనడంతో కాంగ్రెస్ లో ఆయన చేరిక ఖాయంగానే స్పష్టమైంది. తాజాగా ఆదివారం ఎమ్మెల్యే వెంకట్రావు ముఖ్యమంత్రి రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం అందరి అనుమానాలను నివృత్తి చేసింది. ఎమ్మెల్యే చేరికతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అయింది. అలాగే కాంగ్రెస్ పార్టీ పదికి పది స్థానాల్లో తమ ఎమ్మెల్యేలను పదిలం చేసుకొని పూర్తిస్థాయి మెజారిటీని నిలుపుకుంది.

ఉన్న ఒక్కగానొక్క ఎమ్మెల్యే కాంగ్రెస్‌లోకి

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు మొదటి నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని, ఆ పార్టీ అధినేత కేసిఆర్ ను

విశ్వసించలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ తరఫున కొత్తగూడెం స్థానం నుంచి జలగం వెంకట్రావు ఒక్కరే గెలుపొందారు. అలాగే 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఖమ్మం స్థానం నుంచి పువ్వాడ అజయ్ కుమార్ ఒక్కరే విజయం సాధించారు.

గత చరిత్రను పునరావృతం చేస్తూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఏకైక స్థానం మాత్రమే బీఆర్ఎస్ పార్టీకి దక్కింది. భద్రాచలం నుంచి తెల్లం వెంకటరావు ఎమ్మెల్యేగా గెలు పొందగా ఆయన కూడా తాజాగా కాంగ్రెస్ లో చేరడంతో గులాబీ పార్టీ ఉమ్మడి జిల్లాలో కుప్పకూలి నట్లయింది. దీంతో త్వరలోనే జరుగనున్న పార్లమెంటు ఎన్నికలు రసవత్తరంగా మారాయి.

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com